teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 421 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 2 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు నడుపుటకు ప్రభుత్వం నిర్ణయం

### కొత్తగా రాష్ట్రానికి రానున్న 450ఎలక్ట్రిక్ బస్సులు




తెలంగాణ బ్యూరో, జులై 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఎలక్ట్రిక్ బస్సు సర్వీసును రాష్ట్రవ్యాప్తంగా నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే హైదరాబాద్ విజయవాడ మధ్య ప్రయోగాత్మకంగా గరుడ ప్లస్ క్యాటగిరిలో పది ఎలక్ట్రిక్ బస్సులను నడిపిన ఆర్టీసీ, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఎలట్రిక్

మిగతా 2 లో



## బ్రిటీష్ కాలం నాటి చట్టాలకు ఫుల్‌స్టాప్

### ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో కంప్లైంట్

ఎస్ఎంఎస్‌ల ద్వారా సమన్లు జారీ

ఎక్కడున్నా జీరో ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసే అవకాశం

క్రూరమైన నేరాలకు వీడియోగ్రఫీ తప్పనిసరి

అమల్లోకి మూడు కొత్త చట్టాలు



న్యూ ఢిల్లీ, జులై 01 (తీన్మార్ న్యూస్): బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన మూడు చట్టాలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్ పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టాన్ని, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ) స్థానంలో భారతీయ సాక్ష్యా అధినియం

మిగతా 2 లో

## అరకొర వసతులతో.. అందినకాడికి దోపిడీ

### బిల్లులో కన్సెజన్ కోరితే.. బిచ్చం ఏశాననుకుంటానన్న డాక్టర్






అత్యవసర పరుస్థితుల్లో పట్టనంటూ పేషంట్ తో బ్లాక్ మెయిల్

మొత్తం డబ్బులు కడితేనే ట్రీట్మెంట్ చేస్తామంటూ బెదిరింపులు

వైద్య వృతికే మచ్చతెచ్చే "మహిళా డాక్టర్" మాటలు

చిటికెలతో భయబ్రాంతులకు గురిచేసిన ట్రీటింగ్ డాక్టర్

లైవ్ కాల్లో జిల్లా వైద్య కార్యాలయ ఉద్యోగికి డాక్టర్ సంభాషణ

జిల్లా వైద్యాధికారి చర్యలకు ప్రతీ పేదవాడి తరుపున డిమాండ్

పరకాల, జూలై 01 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యాన్ని వ్యాపారం చేస్తూ ఉన్నతమైన వైద్య రంగానికి మచ్చ తెచ్చే విధంగా ఈ హాస్పిటల్లోని డాక్టర్ల మాట్లాడడం, ప్రవర్తించడం సిగ్గుచేటు అని ఆ ఆసుపత్రిలో చేరిన ఓ పేషంట్ అటెండెంట్ భర్త ఆవేదన వెళ్లబుచ్చారు. ఈ హాస్పటల్లో ల్యాపరాస్కోపికి సంబంధించి చికిత్సకు ఇందులో అడ్మిన్ కావడం జరిగిందని, దీనికిగాను 35 వేల రూపాయల ఫీజును ప్యాకేజీగా కట్టమని డాక్టర్ చెప్పగా ఇందుకు పేషంట్ యొక్క భర్త మేము పేదవాళ్లం ఫీజులో కొంత

మిగతా 2 లో



## కవితకు బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరణ

### కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లనూ తిరస్కరించిన కోర్టు

న్యూ ఢిల్లీ, జులై 01 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు

మిగతా 2 లో




## ఆర్ఎఫ్‌సీఎల్ నుండి దేశంలోని ఐదు రాష్ట్రాలకు సరఫరా

### ఆర్థిక సంవత్సరంలో రూ.4,941.60 కోట్ల వ్యాపారం

### సంస్థ వార్షిక ఆదాయం రూ.440.96 కోట్లు

రామగుండం, జులై 01 (తీన్మార్ న్యూస్): పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని రామగుండం ఫెర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) ఉత్పత్తి చేసే యూరియాకు బహిరంగ మార్కెట్‌లో అనూహ్యమైన డిమాండ్ పెరుగుతోంది. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.4,941.60కోట్ల వ్యాపారం చేసి రూ.440.96కోట్ల ఆదాయం ఆర్జించింది. దేశీయంగా ఎరువులు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 25 సెప్టెంబర్ 2015న ఆర్ఎఫ్‌సీల్‌ను

మిగతా 2 లో

## ఖైదీల విడుదల ప్రభుత్వ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

### ఆగస్టు 15న ఖైదీల విడుదలకు గవర్నర్ ఆమోదం



తెలంగాణ బ్యూరో, జులై 01 (తీన్మార్ న్యూస్): ఆగస్టు 15న ఖైదీల విడుదలకు గవర్నర్ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఖైదీల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. దాదాపు

మిగతా 2 లో



## గ్రేటర్ సిటీలో మురుగు నీటి శుద్ధికి పటిష్ఠ చర్యలు

### మురుగు నీటిని వందశాతం క్లీన్ చేసేందుకు వీలుగా ప్రణాళికలు

### అందుబాటులోకి వస్తే దక్షిణాసియాలోనే తొలి సిటీగా హైదరాబాద్

గ్రేటర్ సిటీలో మురుగు నీటి శుద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. రోజూ ఉత్పత్తి అయ్యే మురుగు నీటిని వందశాతం క్లీన్ చేసేందుకు వీలుగా వివిధ ప్రాంతాల్లో కొత్తగా మురుగు నీటి శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను నిర్మించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు.

హైదరాబాద్, జులై 01 (తీన్మార్ న్యూస్): ఇందుకు 3 ప్యాకేజీల్లో రూ.3,866.41 కోట్లతో 31 ప్రాంతాల్లో కొత్త ఎస్టీపీల నిర్మాణ బాధ్యతలను మెట్రోవాటర్ బోర్డు చేపట్టింది. వీటిని బోర్డు పరిధిలోని 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. అధునాతన సీక్వెన్సింగ్

మిగతా 2 లో



## హైదరాబాద్ మెట్రోలో అధునాతన టికెటింగ్ విధానం

### విదేశాల్లో మాదిరి ఓపెన్ లూప్ టికెటింగ్ కు సంస్థ శ్రీకారం

హైదరాబాద్, జులై 01 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రోలో అధునాతన టికెటింగ్ విధానం అమలులోకి రాబోతోంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ విదేశాల్లో మాదిరి ఓపెన్ లూప్ టికెటింగ్ వ్యవస్థ ను తీసుకురాబోతోంది. ఈ విధానంలో మెట్రో రైలు ఎక్కే ముందు టికెట్ తీసుకోవాల్సిన


మిగతా 2 లో

## నిరుద్యోగుల పట్ల పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం

### నిరుద్యోగ యువకులపై లాఠీఛార్జ్ చేయటాన్ని తప్పుబట్టిన కేటీర్



.. వివరాలు 2లో




## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

### 8 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ


తెలంగాణ బ్యూరో, జులై 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతుంది. ఇప్పటికే పలువురు ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 8 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం

మిగతా 2 లో

## డిజిటల్ పేమెంట్ ద్వారా కరెంట్ బిల్ చెల్లించే కీలక అప్ డేట్

### ఇక నుంచి డిజిటల్ పేమెంట్ బిల్ సాధ్యం కాదని సమాచారం

హైదరాబాద్, జులై 01 (తీన్మార్ న్యూస్): నేటికాలంలో ఆన్లైన్ లో నగదు చెల్లింపు అనేది బాగా పెరిగి పోయింది. ప్రతి దానికి డిజిటల్ విధానంలోనే పేమెంట్స్ చేస్తున్నారు. ఇక నిత్యవసర వస్తువుల నుంచి అనేక ఇతర వాటికి కూడా ఆన్ లైన్ లోనే పేమెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి వాటిద్వారా కరెంట్ బిల్లు, టీవీ బిలు, ఫోన్ రీఛార్జి వంటివి చేస్తుంటారు. అయితే ఇలా సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా కరెంట్ బిల్ చెల్లించే వారికి తెలంగాణ విద్యుత్ శాఖ కీలక అప్ డేట్ ఇచ్చింది. ఇక నుంచి వాటి ద్వారా కరెంట్ బిల్ చెల్లించడం సాధ్యం కాదని తెలిపింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం




మిగతా 2 లో

# అరకొర వసతులతో.. అందినకాడికి దోపిడీ

మొదటి పేజీ తరువాయి

రాయితీ ఇవ్వమని వేడుకోగా ఈ హాస్పిటల్ లో మేము అడిగిన అన్ని డబ్బులు కట్టిన వాళ్లకే వైద్య సదుపాయం దొరుకుతుంది, మీలాంటి వాళ్లకు ఉచిత హాస్పిటల్ ఉన్నాయి మీరు అక్కడికి వెళ్లొచ్చు అని మాట్లాడారంటూ అట్టి పేషంట్ భర్త అసహనం వ్యక్తం చేస్తూ ఆవేదన చెందారు. ప్రాణాలు కాపాడే ఓ డాక్టర్ ఇలా కించపరుస్తూ మాట్లాడడం వైద్య వృత్తికి తీరని మచ్చ, అదేవిధంగా మీరు ఇంకొకసారి డబ్బులు తగ్గించమని అడిగితే వెంటనే ఈ హాస్పిటల్ నుండి వెళ్లిపోవచ్చు అని ఆ ఆసుపత్రిలోని (ట్రీటింగ్) డా. రాహుల్యా రెడ్డి కించపరుస్తూ, చిటికలు వేస్తూ.. ఘంభీరంగా అరుస్తూ.. మానసికంగా పేషంట్ ముందే పేషంట్ ను, పేషంట్ భర్తను భయభ్రాంతులకు గురిచేశారంటు పేషంట్ భర్త క్రాంతికుమార్ తెలిపారు. ఇది చాలా బాధాకరం. ఇలాంటి డాక్టర్లు పేదల ప్రాణాలను కేవలం డబ్బుతో మాత్రమే కొలుస్తారు, డబ్బు లేని వాళ్ళు జాయిన్ అయితే కనీస విలువ లేకుండా హీనంగా వ్యవహరిస్తారు అంటూ బాదాప్త హృదయంతో కన్నీటి పర్యంతం అయ్యారు క్రాంతికుమార్. ఇలా కించపరచడంతో, అనారోగ్యాన్ని అడ్డుపెట్టుకొని మానసికంగా బ్లాక్ మెయిల్ చేయడంతో.. వేరే మార్గం లేక వారు అడిగినన్ని డబ్బులు కడతామని ఒప్పుకోవడం జరిగిందని పేషంట్





భర్త వాపోయారు. డాక్టర్ అడిగినన్ని డబ్బులకు ఒప్పుకొని డాక్టర్ రూం నుండి కాలు బయటకు పెట్టానో లేదో అక్కడే బ్రతికున్న దేహంలోని ప్రాణాలను పీక్కు తినే రాబందుల్లాగా అడ్వాన్స్ 5000 రూ కట్టినప్పటికి.. డిశ్చార్జ్ సమయం కానప్పటికి మొత్తం డబ్బులు ఒకేసారి కట్టమని అరగంటకోసారి ఇబ్బంది పెట్టడం జరిగిందని, మా దగ్గర ఇప్పుడు కొంత అమౌంట్ ఉంది ఇవి తీసుకుని మిగతా మొత్తం డబ్బులు డిశ్చార్జ్ అయ్యే టైమ్ నాటికి చెల్లిస్తామని చెప్పిన కూడా వినకుండా లేదు కట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేశారన్నారు పేషంట్ భర్త. డాక్టర్ అంటే దేవుళ్లతో సమానం అని అంటారు కానీ ఈ హాస్పిటల్ లో మాత్రం డబ్బులు ఉన్నవాళ్లకే వైద్యం.. డబ్బులు లేని వారికి ఇందులో ప్రవేశం లేదు అనే రకంగా ఈ హాస్పిటల్ తీరు ఉంది. అదేవిధంగా డాక్టర్ రాహుల్య రెడ్డి, వారి సిబ్బంది ద్వారా ఈ దవాఖానలో జరుగుతున్న వేధింపుల గురించి హన్మకొండ డిఎమ్ హెచ్ ఓ కార్యాలయంలోని స్టాటిస్టికల్ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తుండగా.. లైవ్ ఆడియా కాల్ లో సంభాషణ వినిపిస్తుండగా కనీస గౌరవం లేకుండా డబ్బు బలంతో నువ్వు ఎవ్వరికీ చెప్పినా నాకు ఏం కాదు, అని చిటికెలు వేస్తూ బెదిరిస్తున్నారన్నారు. ఈ సందర్భంలో ఆడియో కాల్ లైవ్ లోనే ఉన్న అధికారికి పిర్యాదు చేస్తూ.. జిల్లా వైద్య అధికారి ద్వారా తక్షణమే చర్యలకు పూనుకోవాల్సిందిగా కోరినట్లు తెలియజేశారు. పేదల ప్రాణాలే పెట్టుబడిగా చేసుకుంటూ అధిక ధనార్జనే ధ్యేయంగా కించపరుస్తూ.. అవమానిస్తూ.. ప్రత్యక్ష మానసిక బెదిరింపులకు గురిచేసిన ఉమాదేవి ఆసుపత్రి యాజమాన్యం, ట్రీటింగ్ డాక్టర్ రాహుల్య రెడ్డి పై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ పేషెంట్ మంగళవారం డిశ్చార్జ్ అవుతున్నందున తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపించి వైద్యాన్ని వ్యాపారం చేస్తున్న ఈ హాస్పిటల్ పై తగిన చర్యలు తీసుకోవాలని పేషెంట్ తరఫున పేషెంట్ భర్త, బంధువులు ప్రతీ పేదవాడి తరుపున చర్యలకు డిమాండ్ చేస్తున్నారు.

## బ్రిటీష్ కాలం నాటి చట్టాలకు ఫుల్‌స్టాప్






మొదటి పేజీ తరువాయి

చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఈ కొత్త చట్టాలతో దేశ న్యాయ వ్యవస్థలో ఎన్నో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపింది. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లో పోలీసులకు కంప్లైంట్ రిజిస్ట్రేషన్, ఎస్ఎంఎస్ వంటి ఎలక్ట్రానిక్ మోడ్‌ల ద్వారా సమన్లు పంపడం, క్రూరమైన నేరాలకు సంబంధించి వీడియోగ్రఫీ తప్పనిసరి వంటి నిబంధనలు కొత్త చట్టాల ద్వారా అమల్లోకి వస్తాయని చెప్తున్నది. రాజ్యాంగంలో పొందుపర్చిన ఐడియాలజీలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత సామాజిక వాస్తవాలను, నేరాలను పరిష్కరించేందుకు, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన మెకానిజాన్ని ఈ చట్టాలు అందిస్తాయని హోంశాఖ అధికారులు అభిప్రాయపడ్డారు.

**పేర్లు మార్చి పలు సంస్కరణలు చేశాం: అమిత్ షా**

బ్రిటీష్ కాలం నాటి చట్టాలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరగడం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. కేంద్రం తెచ్చిన 3 కొత్త చట్టాలతో న్యాయం దొరుకుతుందని తెలిపారు. ప్రజల కోసం పార్లమెంట్ వీటికి రూపకల్పన చేసిందన్నారు. వలసవాద నేర సామాజిక చట్టాల ముగింపును సూచిస్తాయని తెలిపారు. చట్టాల పేర్లు మాత్రమే మార్చలేదని, వాటిలో ఎన్నో సంస్కరణలు చేశామని చెప్పారు. జస్టిస్ అనేది అంబ్రెల్లా టర్మ్ అని, ఇది బాధితుడు, దోషిని ఇద్దరినీ కలుపుతుందని తెలిపారు.

భారతీయ న్యాయ సంహిత భారతీయ న్యాయ సంహిత చట్టంలో 358 విభాగాలున్నాయి. దేశంలోని కొత్త క్రిమినల్ కోడ్. దీనిలో 511 సెక్షన్లు ఉన్నాయి. 163 ఏండ్ల పాత ఐపీసీని ఈ కొత్త చట్టం భర్తీ చేయనుంది. అత్యాచారం, ఆర్గనైజేషనల్ క్రైమ్స్, సైబర్ క్రైమ్స్ వంటివి పరిష్కరించేందుకు తీసుకొచ్చిన కొత్త చట్టం.

## కవితకు బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరణ

మొదటి పేజీ తరువాయి

తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరించారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.

## హైదరాబాద్ మెట్రోలో అధునాతన టికెటింగ్ విధానం

మొదటి పేజీ తరువాయి

పనిలేదు. దిగిన తర్వాత ప్రయాణించిన దూరాన్ని బట్టి ఛార్జీ వసూలు చేస్తారు. కొత్త విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాలనే ప్రణాళికలో మెట్రోరైలు సంస్థ ఉంది. అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. ప్రజారవాణాలో టికెట్లు, వాటికి చెల్లింపు పద్ధతులపై ఇటీవల గణనీయమైన మార్పులు వచ్చాయి. కౌంటర్లలో సిబ్బంది విక్రయించే టికెట్లు మొదలు టికెట్ వెండింగ్ యంత్రాల ద్వారా పొందే విధానం, స్మార్ట్‌కార్డులు, మొబైల్ నుంచి వాట్సాప్‌లో టికెట్ పొందే వీలు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ల వ్యవస్థల ద్వారా వాటిని అనుమతించడం వరకు హైదరాబాద్ మెట్రోలో చూడవచ్చు.

## ఖైదీల విడుదల ప్రభుత్వ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

రెండుగంటల పాటు ఇరువురి మధ్య భేటీ సాగింది. ఈ సందర్భంగా గవర్నర్‌తో సీఎం లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై చర్చ, యూనివర్సిటీల్లో వీసీల నియామకం, ఆగస్టు 15న ఖైదీల విడుదల, రాష్ట్ర విభజన అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా సుదీర్ఘంగా జైలులో శిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 161 ప్రకారం గవర్నర్ ఖైదీలకు క్షమాభిక్ష కల్పించడం, శిక్షల నుంచి ఉపశమనం కల్పించే అధికారం ఉన్నది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేస్తుంటారు.

## డిజిటల్ పేమెంట్ ద్వారా కరెంట్ బిల్ చెల్లించే కీలక అప్ డేట్

మొదటి పేజీ తరువాయి

చాలా మంది ఆన్ లైన్ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు అయినా గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి వాటిని వినియోగించి వివిధ రకాల బిలులను చెల్లించే వారు. అంతేకాక ఆన్ లైన్ షాపింగ్ తో పాటు కరెంట్ బిల్లు వంటి ప్రభుత్వానికి చెల్లించే నగదును కూడా వీటి ద్వారానే చాలా మంది చేస్తుంటారు. అయితే ఇలా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా కరెంట్ బిలులు చెల్లించేవారు ఇక నుంచి ఆ వాటి ద్వారా పేమెంట్స్ చేయలేరు. అయితే తెలంగాణ విద్యుత్ శాఖ గూగుల్ పే, ఫోన్ పే వంటి వాటి ద్వారా చేసే కరెంట్ బిల్లుల చెల్లింపును నిలుపుదల చేసింది. ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్ పీడీసీఎల్ కీలక సూచన చేసింది. ఆర్బీఐ ఆదేశాలకు ప్రకారం సర్వీస్ ప్రొవైడర్లయిన ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే, గూగుల్ పే, బ్యాంకుల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే సోమవారం నుంచి కరెంట్ బిల్లులను టీజీఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ లోకి వెళ్లి చెల్లించాల్సి ఉంటుంది. లేకుంటే టీజీఎస్పీడీసీఎల్ కి సంబంధించిన మొబైల్ యాప్ ద్వారా చెల్లించాలని వినియోగదారులను కోరింది. మొత్తం ఈ నెల నుంచి కరెంట్ బిల్లు కట్టే వారు ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటితో చెల్లించడం సాధ్యకాదు. సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా చ్జేసే ఆన్ లైన్ ట్రాన్ జెక్షన్స్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ఆదేశాలను జారీ చేసింది. వాటికి అనుగుణంగానే తాజాగా టీజీఎస్ పీడీసీఎల్ ఈ నిర్ణయం తీసుకుంది.

## రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు నడుపుటకు ప్రభుత్వం నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

బస్సులను ప్రారంభించాలని నిర్ణయించింది. పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ కాటగిరీలలో తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు నడవనున్నాయి. కొత్తగా 450ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, మరో వారం రోజుల తర్వాత దశలవారీగా ఈ బస్సులు రోడ్డెక్కనున్నాయని తెలిపింది ఆర్టీసీ. హైదరాబాద్ నుండి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, సూర్యాపేట మధ్య కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తాయని తెలుస్తోంది. నేషనల ఎలక్ట్రిక్ బస్ కార్యక్రమం కింద తెలంగాణకు 450 బస్సులు మంజూరైనట్లు తెలిపింది ప్రభుత్వం.

## గ్రేటర్ సిటీలో మురుగు నీటి శుద్ధికి పటిష్ఠ చర్యలు

మొదటి పేజీ తరువాయి

బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో నిర్మిస్తోంది. ఇవి పూర్తయి అందుబాటులోకి వస్తే రోజూ ఉత్పత్తి అయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి సిటీగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టిస్తుందని అధికారులు తెలిపారు. ఉత్పత్తికి, శుద్ధికి భారీ తేడా ఉండగా

కొంతకాలంగా సిటీలో మురుగునీటి శుద్ధి పెద్ద సమస్యగా మారింది. ఉత్పత్తి అయ్యే మురుగుకు, శుద్ధి చేసే నీటికి భారీగా తేడా ఉంది. దీంతో ఎంత నీటిని క్లీన్ చేసినా రోజురోజుకూ మురుగు పెరుగుతూనే ఉంటోంది. మూసీలోకి భారీగా వెళ్తుండగా మురికి కూపంగా తయారైంది. ఇక నుంచి నదిలోకి చేరకుండా, ఎక్కడికక్కడ ఎస్టీపీల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. కొత్తగా 31 ఎస్టీపీలను ఒక్కో టి 1,259.50 ఎంఎల్డీల సామర్థ్యంతో నిర్మించనుంది. ఇప్పటికే సిటీలో 25 చోట్ల ఎస్టీపీలు ఉండగా వీటి ద్వారా జరిగే మురుగునీటి శుద్ధి 45 శాతం మాత్రమే. కొత్త ఎస్టీపీలను నిర్మిస్తే సిటీలో ఉత్పత్తి అయ్యే మురుగు పూర్తిగా క్లీన్ అయ్యే చాన్స్ ఉంటుందని వాటర్‌బోర్డు ఒక నివేదికను రూపొందించింది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 3,866.41 కోట్లతో ఎస్టీపీలను నిర్మాణాలను చేపట్టింది. వీటిని వికేంద్రీకరణ పద్ధతిలో నిర్మిస్తుండగా శుద్ధి చేసిన నీటిని మూసీలోకి విడుదల చేయడమే కాకుండా ఇతర అవసరాలకు కూడా వాడుకునేలా అధికారులు ప్లాన్ చేశారు. ముఖ్యంగా పరిశ్రమల్లోనూ, చెట్లకు శుద్ధి చేసిన నీటిని వాడుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

**వందశాతం శుద్ధి లక్ష్యంగా**

గ్రేటర్‌హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1,950 ఎంఎల్డీల మురుగు ఉత్పత్తి అవుతున్నట్టు అధికారుల లెక్కల ద్వారా తెలుస్తుంది. బల్దియా పరిధిలో 1,650 ఎంఎల్డీల మురుగు ఉత్పత్తి అవుతుండగా ఇప్పటికే ఉన్న 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీలు (46 శాతం) మాత్రమే శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర సిటీలతో పోలిస్తే అధికంగా ఉంది. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగును క్లీన్ చేసేందుకు కొత్తగా31 ఎస్టీపీలను నిర్మిస్తోంది. భవిష్య త్ దృష్ట్యా 2036 ఏడాది నాటికి ఉత్పత్తి అయ్యే మురుగును కొత్త ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసేందుకు చాన్స్ ఉంటుంది. ఎస్టీపీ నిర్మాణ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ ు3 లో నిర్మించే ఫతే నగర్, ఖాజాకుంట ఎస్టీపీలు ఇప్పటికే పూర్తవగా వీటిని త్వరలోనే ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే నిర్మించిన 4 ఎస్టీపీలు (కోకాపేట, దుర్గం చెరువు, పెద్ద చెరువు, నల్లచెరువు) ప్రారంభించారు. మరో 6 ఎస్టీపీలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి రెడీగా మీరాలం, మియాపూర్-పటేల్ చెరువు, సఫిల్ గూడ, వెన్నెల గడ్డ, నాగోల్ ఎస్టీపీలు ఉన్నాయి. ఆగస్టులో నల్లగండ్ల, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, పాలపిట్ట వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీలను త్వరలో అందుబాటులోకి తెస్తారు.

**3 ప్యాకేజీల్లో ఎస్టీపీల నిర్మాణాలు**

ఎస్టీపీల నిర్మాణాలను 3 ప్యాకేజీలుగా విభజించారు. ఇందులో భాగంగా ప్యాకేజీ -1 లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1, 230.21 కోట్లతో 8 ఎస్టీపీలను నిర్మిస్తారు. వీటి ద్వారా 402.50 ఎంఎల్డీల మురుగు శుద్ధి చేసేందుకు చాన్స్ ఉంటుంది. ప్యాకేజీ -2 లో రాజేంద్రనగర్, ఎల్ బీ నగర్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1,355.13 కోట్లతో 6 ఎస్టీపీలను నిర్మిస్తున్నారు. ఇక్కడ 480.50 ఎంఎల్డీల మురుగు శుద్ధి చేస్తారు. ప్యాకేజీ -3 లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ లో రూ.1,280.87 కోట్లతో 17 ఎస్టీపీలను నిర్మిస్తారు. వీటి ద్వారా రోజుకు 376.50 ఎంఎల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

మొదటి పేజీ తరువాయి

ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న పరితోష్ పంకజ్‌ను కొత్తగూడెం ఓఎస్డీగా బదిలీ చేశారు. ఏడీసీ గవర్నర్‌గా విధులు నిర్వర్తిస్తోన్న సిరిసెట్టి సంకీర్త్ ఏఎస్పీ ర్యాంకు హోదాలో ఏడీసీ గవర్నర్‌గానే ఉండనున్నారు. ఏటూరునాగారం ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న మహేశ్ బాబాసాహెబ్‌ను ములుగు ఓఎస్డీగా బదిలీ చేశారు. భైంసా ఏఎస్పీగా ఉన్న పాటిల్ కాంతీలాల్ సుభాశ్‌ను సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనగాం ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న అంకిత్ కుమార్ శంఖావర్‌ను భద్రాచలం ఏఎస్పీగా బదిలీ చేశారు. అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్‌గా ఉన్న అవినాష్ కుమార్ భైంసా ఏఎస్పీగా బదిలీ అయ్యారు. ఇక వేములవాడ ఏఎస్పీగా అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్ శేషాద్రిని రెడ్డి బదిలీ అయ్యారు. ఏటూరునాగారం ఏఎస్పీగా అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్ శివమ్ ఉపాధ్యాయను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## నిరుద్యోగుల పట్ల పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం

హైదరాబాద్, జులై 01 (తీన్మార్ న్యూస్): తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ హక్కుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళితే నిరుద్యోగ యువకులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని మండిపడ్డారు. ప్రజాపాలనలో పరామర్శించటం, నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిరుద్యోగులను తరుముతూ పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని ఆరోపించారు. అటు నిరుద్యోగ యువకుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్ పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా పోలీసులు అడ్డుకున్నారు. మోతీలాల్‌ను కలవకుండా అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారికి సంఘీభావం తెలుపుతున్న యువకులు, ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ దమననీతికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగులు, యువకులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెంటనే జారీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

## కేసీఆర్ చేసిన విద్యుత్ కమిషన్ రద్దు పిటిషన్ను కొట్టేసిన హైకోర్టు

**నిబంధనల మేరకే కమిషన్ వ్యవహరిస్తోంది**

**కేసీఆర్ పిటిషన్కు విచారణార్హత లేదన్న వాదనలను సమర్థించిన కోర్టు**



హైదరాబాద్, జులై 01 (తీన్మార్ న్యూస్): విద్యుత్ కమిషన్ ను రద్దు చేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. కేసీఆర్ తరఫు న్యాయవాదులతో హైకోర్టు విభేదించింది. నిబంధనల మేరకే కమిషన్ వ్యవహరిస్తోందని, కేసీఆర్ పిటిషన్ కు విచారణార్హత లేదన్న ప్రభుత్వ వాదనలను హైకోర్టు సమర్థించింది. విచారణను కొనసాగించవచ్చంటూ ధర్మాసనం పేర్కొంది. అయితే రెండు అంశాల ఆధారరంగా కేసీఆర్ వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. విద్యుత్ కొనుగోలు వ్యవహారాలపై విచారించేందుకు విచారణ కమిషన్‌కు అర్హత ఉందంటూ హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా జస్టిస్ నరసింహారెడ్డి తీరు పక్షపాతంగా ఉందనడానికి ఎలాంటి ఆధారాలు లేవంది హైకోర్టు ప్రొసీడింగ్స్ చెప్పేందుకే ప్రెస్‌మీట్ పెట్టారని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ఒక చీఫ్ జస్టిస్ హోదాలో పని చేసిన వ్యక్తిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు సమర్పించాలని హైకోర్టు సూచించింది. విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల గురించి తెలుసుకునేందుకే కేసీఆర్ కు నోటీసులు జారీ చేశారని కోర్టు హెచ్చరించింది. కాగా విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల ఏర్పాటులో జరిగిన అవకతవకలపై విచారణ కోసం రేవంత్ సర్కార్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## ఆర్ఎఫ్‌సీఎల్ నుండి దేశంలోని ఐదు రాష్ట్రాలకు సరఫరా

మొదటి పేజీ తరువాయి

పునరుద్ధరించింది. 2021 మార్చి 23న ఆర్ఎఫ్ సీఎల్ ఎరువుల ఉత్పత్తి ప్రారంభించింది. రోజూ 2,200 మెట్రిక్ టన్నుల అమ్మోనియా, 3,850 మె ట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేస్తున్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యం 12.50 లక్షల మెట్రిక్ టన్నులు.

రామగుండం ఫెర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లక్ష్యం 12.50 లక్షల మెట్రిక్ టన్నులు కాగా గత మార్చి 31 నాటికి 11.55 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4,586.34 కోట్ల వ్యాపారం చేయగా. రూ.15.43 కోట్ల ఆదాయం సమకూరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.4,941.60 కోట్ల వ్యాపారం చేయగా రూ.440.96 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే, మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రప్రభుత్వం దృష్టి సారించి ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు చర్యలు తీసుకుంటేనే భవిష్యత్ ఉంటుందని కార్మికులు, అధికారులు అభిప్రాయయపడుతున్నారు. అంతేకాదు యూరియా నిల్వచేసేందుకు గోదాములు నిర్మించాలని కోరుతున్నారు.

ఐదు రాష్ట్రాలకు సరఫరా

దేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాలకు ఆర్ఎఫ్‌సీఎల్ యూరియా సరఫరా చేస్తోంది. వీటితోపాటు తెలంగాణ వ్యవసాయ రంగంలో సుమారు 50 శాతం యూరియా కొరతను ఈ ప్లాంట్ తీర్చుతోంది.

## భారత్ గౌరవ్ యాత్ర ద్వారా దేవ్ భూమి ఉత్తరాఖండ్ యాత్ర

### ఐఆర్సిటిసి ద్వారా కాజీపేట నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజీ

తెలంగాణ బ్యూరో, జులై 01 (తీన్మార్ న్యూస్): భారత్ గౌరవ్ యాత్ర ద్వారా దేవ్ భూమి ఉత్తరాఖండ్ యాత్ర పేరుతో ఐఆర్సిటిసి సంస్థ యాత్రికుల కోసం ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. మొత్తం 10 రాత్రులు 11 పగలుతో ఈ యాత్ర ఆగస్టు 8వ తేదీన సికింద్రాబాద్ నుండి ప్రారంభమై ఆగస్టు 18 వ తేదీన ముగుస్తుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, కాజీపేట, బల్లార్షా. నాగపూర్, ఇటార్సి, భోపాల్ మీదుగా ప్రయాణం సాగుతుంది. ఈ యాత్రలో భాగంగా భీమ్తాల్, ఆల్మోరా, కౌశని, రాణికేత్ తదితర ప్రాంతాలను సందర్శించనుంది. ఏసీ తరగతిలో ప్రయాణం, భోజనం, హోటల్ గదులు, ప్రయాణ బీమా మరియు రోడ్డు రవాణాతో కూడిన సౌకర్యాలు కల్పించనుంది. ఈ ప్యాకేజీలో అన్ని సౌకర్యాలతో కలిపి టికెట్టు ధర ఒక్కొక్కరికి 28,020 ఉంటుంది.



**అయోధ్య కాశీ పుణ్యక్షేత్ర యాత్ర**

ఈ యాత్ర మొత్తం 8 రాత్రులు 9 పగులుతో జూలై 9వ తేదీన సికింద్రాబాద్ నుండి ప్రారంభమై జూలై 17వ తేదీ వరకు సాగుతుంది ఈ యాత్ర సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, పెందుర్తి, విజయనగరం, టిట్లాఘర్ మీదుగా ప్రయాణం సాగుతుంది. ఈ యాత్రలో భాగంగా గయా, వారణాసి (కాశి), అయోధ్య, ప్రయాగ్ రాజ్ తదితర పుణ్యక్షేత్రాలను సందర్శించడం జరుగుతుంది. ఈ ట్రైన్ లో నాన్ ఏసీ కి 15150, 3ఏసీ కి 24,300, 2ఏసీకి 31,500గా టికెట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో హోటల్ రూములు, భోజనం, రోడ్డు రవాణా, ప్రయాణ బీమా కలిపి ఉంటుంది. టికెట్ బుకింగ్ కోసం 9281030749, 8287932229, 8287932228 నెంబర్లకు సంప్రదించవచ్చు ఇతర వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్ ను చూడగలరు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆశల పల్లకీలో కొత్త బడ్జెట్...

మౌలిక సదుపాయాల రంగంపై బడ్జెట్‌లో కేటాయింపులు అంత ఎక్కువ కాకుండా నెమ్మదించాలని ఒత్తిడి ఉన్నప్పటికీ రైల్వే రంగం పై మాత్రం వచ్చే బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. కనీసం ఎలా లేదనుకున్నా ఆర్థికంగా ప్రభుత్వం చేయూత ఇవ్వక తప్పదు. దేశ జిడిపిలో 3.4% ప్రాతినిధ్యం వహిస్తున్న మౌలిక సదుపాయాల రంగానికి 202425 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్‌లో రూ. 11.11 లక్షల కేటాయింపులు జరిగాయి. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌లో కేటాయింపులు మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన స్థాయితో సమానంగా ఉండవచ్చు. ఆ కేటాయింపులు 2.6 ట్రిలియన్ కోట్ల రూపాయల వరకు ఉండవచ్చునని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఒక అధికారి అంచనా ప్రకారం తెలుస్తోంది. ఫిబ్రవరిలో 2024-25 మధ్యంతర బడ్జెట్ సమర్పించినప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించినట్టు ప్రకటించారు. రైల్వేస్‌కు అదనపు బడ్జెట్ వనరులు రూ. 10,000 కోట్లు కాకుండా గ్రాస్ బడ్జెట్ సపోర్టు (జిబిఎస్)గా రూ. 2,52,200 కోట్లు నిధులు కల్పించారు. 202223 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.37 లక్షల కోట్ల స్థూల బడ్జెట్ మద్దతు ఉండగా, అంతకు ముందటి సంవత్సరం అనుసరించిన బడ్జెట్ ట్రెండే కొనసాగింది. ఈ కేటాయింపు 201314 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం కంటే తొమ్మిది రెట్లు ఎక్కువని సీతారామన్ ప్రకటించారు. ఇప్పుడు ఫిబ్రవరి నాటి మధ్యంతర బడ్జెట్‌లో కొన్ని రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. రైల్వే కారిడార్లు, పిఎం గతిశక్తి పథకం కింద మూడు ప్రధార రైల్వే కారిడార్లు గుర్తించారు. ఇవన్నీ లాజిస్టిక్ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, ఖర్చులను తగ్గించడం తదితర లక్ష్యాలతో కూడుకున్నాయి. కారిడార్లలో ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్లు, పోర్టు కనెక్టివిటీ కారిడార్లు, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లు, రైల్వే అప్‌గ్రేడ్లు ఉన్నాయి. రైల్వే వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో 40 వేల సాధారణ రైలు బోగీలను వందేభారత్ ప్రమాణాలతో మార్పు చేయనున్నారు. రాబోయే 25 సంవత్సరాలలో లక్ష కిలో మీటర్ల ట్రాక్‌ను వేయాల్సిన అవసరం ఉందని అంచనా. మరిన్ని సరకుల తరలింపు రోడ్ల నుండి రైల్వేలకు మారే అవకాశం కనిపిస్తోంది. 15 సంవత్సరాలలో 7000 నుంచి 8000 కొత్త రైలు సెట్‌లను కొనుగోలు చేయడానికి రూ. లక్ష కోట్ల ప్రణాళికను ప్రతిపాదించారు. ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ సమర్పిస్తారు కాబట్టి ఈ మేరకు మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక ప్రోత్సాహం కొనసాగిస్తారన్న ఆశలు కనిపిస్తున్నాయి. మధ్యంతర బడ్జెట్‌లో రోడ్లు, జాతీయ రహదార్ల నిర్మాణానికి రూ. 2.78 ట్రిలియన్ కోట్లు కేటాయించారు. ఈ నిధులు వ్యయం దాదాపు పూర్తి కావస్తోంది. తరువాత భారీ కేటాయింపులు రైల్వేకు అవసరమవుతాయి. రైల్వేలపై ఖర్చు చేయడంలో మాంద్యం పనికి రాదు. ఎందుకంటే రవాణా ఖర్చును జిడిపి శాతం ప్రకారం తగ్గించాలన్న లక్ష్యం నెరవేర్చక తప్పదు. రైల్వే మౌలిక సదుపాయాలకు సంబంధించి వ్యాగన్లు, కోచ్‌లు, సిగ్నలింగ్, కొత్త లైన్లు, గేజ్ మార్పిడి, హైస్పీడ్ రైళ్లు ఈ విధంగా ప్రతి విభాగానికి భారీగా పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదం, కవచ్ ఆటోమేటిక్ రైలు భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్యాసింజర్ల భద్రత, సౌకర్యాలకే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటోంది. మూలధన వ్యయం (కాపెక్స్) మాటల్లో చెప్పాలంటే జిబిఎస్ (గ్రాస్‌బడ్జెటరీ సపోర్టు) వాటా గత కొన్నేళ్లుగా పెరుగుతోంది. అదే సమయంలో అదనపు బడ్జెట్ వనరులు (ఇబిఆర్)బాగా తగ్గాయి. ఈ మేరకు ఐఆర్‌ఎఫ్‌సి, ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్సింగ్, ఎఫ్‌డిఐ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్స్ ఇవన్నీ ఇబిఆర్‌లో సమన్వయం కావలసి ఉంటుంది. ఇబిఆర్ దిశగా కేటాయింపులు చేయడమంటే పెట్టుబడులు పెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ మద్దతుతో ఎక్కువ నిధులు వ్యయం చేయడానికి వీలవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్‌గా నిధుల ఖర్చును పర్యవేక్షించ గలుగుతుంది. ఈ నేపథ్యంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు స్థాయిలో రూ. 2.11 ట్రిలియన్ కోట్లు డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి సమకూర్చడానికి సిద్ధమవుతోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అత్యంత నైపుణ్యంగా వ్యయం చేయవలసి వస్తుంది. భారీ వినియోగానికి, ఉన్నతమైన పెట్టుబడి ప్రణాళికలకు మధ్య సమతూకం పాటించక తప్పదు. పూర్తి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కొంత వరకు ప్రైవేట్‌పరంగా వినియోగించడానికి మళ్లిస్తారన్న భయాందోళనలు మొదట్లో తలెత్తాయి. ఫలితంగా రోడ్లు, రైల్వేలు వంటి రంగాలకు నిధుల వ్యయంలో కోత కనిపించేది. కానీ ఇప్పుడు ఆయా రంగాలకు నిధుల కేటాయింపునకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.

# డీఎస్సీ వాయిదా వేయాలి.!

### రాష్టంలో మెగా డీఎస్సీ నీ నిర్వహించాలి.!
### గ్రూప్ 2,3 పోస్టులు పెంచాలి.!
### ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్..




హన్మకొండ జిల్లా గ్రంధాలయం, జులై 01 (తీన్మార్ న్యూస్): ఏబిఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని ధర్నా ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ స్పందించి డీఎస్సీ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షలు వాయిదా వేసి రాష్టంలో మెగా డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు డీఎస్సీ ఉద్యోగాలు తక్కువ వేయడం చాలా బాధాకరమని తక్షణమే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా గ్రూప్ 2,3 ఉద్యోగాలను ఎక్కువగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార సురేష్ ఏ బి ఎస్ ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్ లక్ష్మణ్ సాయి కిరణ్ నవ్య వెంకటేష్ ప్రసన్న ప్రవళిక సత్య అనిల్ సురేష్ మమత రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో సతీష్ డప్పు కళా బృందానికి ఘనంగా సన్మానం



గరిడేపల్లి, జూలై 01(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 136 వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీ చెందిన సతీష్ డప్పు కళా బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రముఖ కవి కత్తిమండ ప్రతాప్ సంస్థ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి సంస్థ జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం ప్రముఖ కవి తెరసం అధ్యక్షులు కేంద్ర సాహిత్య సమితి మండల సభ్యులు డాక్టర్ నాగేశ్వరం శంకర్, జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి చే చిరు సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా డప్పు కళా బృందం సభ్యులను పలువురు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా వివిధ ప్రాంతాల నుంచికవులు పాల్గొని కవితా గానం చేశారు. సతీష్ డప్పు కళా బృందం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో డప్పు టీమ్ లీడర్ అమరవరపు సతీష్ టీమ్ సభ్యులు అప్పన్నపేట గ్రామానికి కల్పనా, స్వరూప, నాగమణి, సుజాత, దిర్శించర్ల గ్రామానికి చెందిన అపర్ణ పొనుగోడు గ్రామానికి చెందిన రాణి, రజిత, కీతవారి గూడెం గ్రామానికిచెందిన వీరబాబు సన్మానకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

### - సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్



గరిడేపల్లి, జూలై 01(తీన్మార్ న్యూస్): అబిరెడ్డిగూడెం నుండి గరిడేపల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి యస్కె యాకుబ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం ప్రధాన రహదారిని ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో అనేక సార్లు ఎమ్మెల్యే కి కలెక్టర్ కి అధికారులకి దృష్టికి తీసుకుపోయిన హామీ ఇచ్చారు. తప్ప అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. సుభాష్ నగర్ వెళ్లే ఈ రోడ్డు సర్వారం లింగగిరి నుండి హుజూర్నగర్ కి లింగగిరి అమరవరం నుండి మఠంపల్లికి కూడా గతంలో హైదరాబాద్ కి ఆర్టీసీ బస్సు నడిచేదని రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కూడా ఆగిపోయిందని అన్నారు. పది రోజులు అవుతున్నప్పటికీ ప్రైవేట్ స్కూళ్ల వాళ్ళు రోడ్డు బాగు లేదనే సాకుతో కొన్ని బస్సులు రావటం లేదని వచ్చే బస్సు లేవు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో హాస్పిటల్ పోవాల్సి వచ్చే కారు వాళ్ళు ఈ రోడ్డు బాగోలేదని చెప్పి వచ్చే పరిస్థితి లేదని ఈ మండలంలో దరిదాపు 80% రోడ్లు మంజూరు చేశారు. ఈ ఒక్క రోడ్డు మాత్రమే ఇలా ఉండటం మూలాన సర్వారం, లక్ష్మీపురం, సుభాష్ నగర్, అబ్బిరెడ్డి గూడెం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మంత్రి స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా అబ్బిరెడ్డి గూడెం పక్కన ఉన్న వాగు పై ఉన్న కల్వర్టుని బ్రిడ్జిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలకర పెంటయ్య, దావల్జీ, పిండం సోమయ్య, గుర్రం నర్సిరెడ్డి, సంద్ర బాలయ్య, రేవురి కోటయ్య, అప్షు పురుషీద్, పందిరి రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలు చేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్




పాలకవీడు, జూలై 01(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా కింద ఖరీఫ్ సీజన్లో మొదటి విడత 7500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పాలకవీడు మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలవుతున్న విధివిధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని అదేవిధంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు జడ్పీ చైర్మన్లు వివిధ ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వారికి రైతు భరోసా వర్తింప చేయొద్దని ఆయన కోరారు. అంతే కాకుండా రుణమాఫీ విషయంలో 2018 కంటే ముందు అప్పు తీసుకున్న రైతులు రెన్యువల్ చేయించుకున్న వారందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైందిన విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకునేందుకు వెసులుబాటుగా వెంటనే రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ఎక్స్ జెడ్పిటిసి నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, రైతు సంఘ నాయకులు వడ్డే సైదయ్య, మరియు మండల నాయకులు గుర్రం ధనమూర్తి, పురుషోత్తం రెడ్డి, ఏసురత్నం, మల్లారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిఐఈఓ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఒకేషనల్ అధ్యాపకులు



ఆత్మకూర్, జులై 01(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మదిలేటి పదవి విరమణ పొందారు. ఇట్టి సందర్భంగా వనపర్తి జిల్లా ఒకేషనల్ అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో మదిలేటిని శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, వి.ఎస్ శ్రీనివాసులు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, భాగ్య వర్ధన్, విశ్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




### - ఇబ్రహీంపట్నం ఎసిపి కె పి వి రాజు

ఇబ్రహీంపట్నం, జూలై 01(తీన్మార్ న్యూస్): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎసిపి కె పి వి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలపవద్దని సూచించారు. ఈ మధ్య విచ్చల విడిగా వాట్సాప్ గ్రూపుల్లో ఎస్బీఐ బ్యాంక్ రివార్డ్ అని, కిసాన్ యోజన డబ్బులు వచ్చాయని లింకులు ఇస్తున్నారని, ఫోన్లలో ఏపీకే, ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ కు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే అత్యాశకు ఆశపడి మోసపోదని సూచించారు.

# గురుకులాల్లో పార్ట్ టైం ఉద్యోగులకు ఇంటర్వ్యూలు

రంగారెడ్డి, జూలై 01(తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పార్ట్ టైం టీచర్ ఉద్యోగాలకు రేపు జూలై 2వ తేదీన చైతన్యపురిలోని సరూర్ నగర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఆర్ సి ఓ. కే నాగ కళ్యాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో రేపు అంటే జూలై 2వ తేదీన సరూర్ నగర్ మెట్రో పిల్లర్ నెంబర్ 1570 ఎదురుగా ఉన్న సరూర్ నగర్ జూనియర్ కాలేజీలో ఉదయం 10 గంటలకు హాజరు కావలసిందిగా కోరడమైనది.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



రాజాపేట, జూలై 01(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రం ఇటీవల గట్టు బిక్షపతి అనారోగ్యం తొ మరణించాడు. ఆ కుటుంబానికి రేగు పౌండేషన్ ద్వారా రేగు సిద్ధులు సోమవారం 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం గా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, సంధిల భాస్కర్ గౌడ్, సంగం మధు, ఎర్ర గోకుల లక్ష్మయ్య, గజ్జల రాజు, గుర్రం శ్రవణ్, గొల్లెన రవి, చింతల కిష్టయ్య, కొత్త సదాల్, కృష్ణ, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్ధులను పలువురు అభినందించారు.

# ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహకరించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూలై 01(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బండ రావిరాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ, పోచమ్మ ఆలయ నిర్మాణానికి తనవంతుగా టీపీసీసీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బండ రావిరాల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు నాయకులు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు జన్మదిన వేడుకలు

**– ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సన్మానాలు, కేక్ కటింగులు**

**– సోషల్ మీడియాలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల శుభాకాంక్షలు**



యాచారం, జూలై 01(తీన్మార్ న్యూస్): పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు జన్మదిన వేడుకలను సోమవారం రోజు మాల్ లో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీగా అభిమానులు మాల్ లో ఉన్న పగడాల కనకయ్య ఫౌండేషన్ వద్దకు చేరుకున్నారు. ఉదయం నుండి పలువురు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. పుట్టినరోజు సందర్భంగా మంచాల, యాచారం, మర్రిగూడ, చింతపల్లి మండలాలతో పాటు మాల్ చుట్టుపక్కల నలుమూ లల నుండీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తును పులమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ను కట్ చేపించారు. పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉంటూ తను నవ్వుతూ అందరిని నవ్విస్తూ ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని అభిమానులు కోరారు. అనంతరం పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, దండేటికార్ మల్లికార్జున్, దండేటికార్ నరేష్, రిపోర్టర్లు పోల అశోక్, పల్లపు విజయ్, బట్టు లింగం, చిన్నలు, పెద్దలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎతున్న పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

**– ఆహ్వానించిన ఎంపీపీ బంగారు శ్రీనివాసులు**



ఆత్మకూర్, జులై 01(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 4వ తేదీన నిర్వహించబోయే మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విచ్చేయాలని స్థానిక ఆత్మకూర్ మండలం ఎంపీపీ బంగారు శ్రీనివాసులు సోమవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్.పరమేష్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రహమతుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూరాల నరసింహ, మోట్లంపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**– ప్రభుత్వ డాక్టర్ సుప్రియను సన్మానించిన ఎంపీపీ ఎంపీడీవో సిబ్బంది జర్నలిస్టులు**





రాజపేట, జూలై 01(తీన్మార్ న్యూస్): డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గ్రామీణ వైద్యులను, చక్కటి విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుప్రియ సేవలను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఎంపీపీ గోపాగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీడీవో నాగవేణి, ఎంపిఓ దినకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ లు డాక్టర్ సుప్రియను సత్కరించి ప్రశంసించారు. రాజపేట పట్టణంలోని గ్రామీణ వైద్యులు డాక్టర్ చింతల రవీందర్, బోగ దివాకర్, ఠాగూర్ కిషన్ సింగ్, భోగ జ్ఞానేందర్, సకినాల లక్ష్మణ్, శ్రీనివాసులు, చెడదీపు సురేష్, పొన్నరాజు, ఆంజనేయులు, బొడ్డు లక్ష్మణ్, చిన్నం చంద్రశేఖర్, మెడికల్ షాప్ లకు చెందిన నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాసులు లను రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ చేనేత శాలువ, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ శశాంక -ప్రజావాణికి 70 ఫిర్యాదులు**





ఇబ్రహీంపట్నం, జూలై 01(తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగులో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్**

హన్మకొండ, జూలై 01 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా అభివృద్ధిపై మొన్న ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు సమీక్షలు హైదరబాద్ పరిమితం చేసేవారు లేకుంటే తన ఫాం హౌస్ కే పరిమితం చేసేవారు. కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల వద్దకే పోవాలె, అక్కడి సమస్యలు అక్కడ ఉండి తెలుసుకోవాలనే ఉద్దేశంతో అధికారులతో హన్మకొండకు రావడం జరిగింది. రానున్న రోజుల్లో అభివృద్ధి ఏవిధంగా చేయాలనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అది తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులు తమ స్వంత ప్రయోజనాల కోసం నేతల మెప్పు పొందడం కోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ మాట్లాడిన దాంట్లో వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి. వారి నాయకుడు వచ్చి 25 కోట్లు, మొన్న వచ్చి 100 కోట్లు, నిన్న వచ్చి 250 కోట్లు మంజూరు చేసారని చెబుతున్నారు. మరి మంజూరు చేస్తే కిందటి సంవత్సరం కురుసిన వర్షాలకు నగరం ఎందుకు ముంపునకు గురైంది. మరి ఆ నిధులు స్థానిక నాయకులకుమ, వారి పార్టీ అధినేతకు కమీషన్లకు ముత్తనందుకు పనిని పక్కకు పట్టించార వారికీ వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలో అరగంట వర్షం కురిస్తే నగరంలోని ఎక్కువగా వాణిజ్యం నడిచే హన్మకొండ చౌరస్తా రోడ్లు, అలంకార్ జంక్షన్ రాయపూర, నయీం నగర్ మొత్తం ఒక నీళ్ళ కుంతలాగా మారిపోతుంది. ఈ నగరాన్ని ఒక జీరో రెసిస్టెన్స్ సిటీ ఆగెనెస్ట్ రెయిన్ గా మార్చిన మాజీ ఏం.ఎల్.ఏ. మీరు మా నాయకుమ్మిన్ను విమర్శిస్తారా.. ఇదే ఏం.జి.ఏం హాస్పిటల్ లో ఎలుక కరిచి ఒక పేద వాడు చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని పలుకరించిన దాఖాలాలు లెవ్లెవూ పలుకరించడం పక్కన పెడితే ఘటన స్థలానికి సందర్శించడానికి కూడా వెళ్ళని మీరు మాట్లాడం ఏంటో మాజీ ఏం.ఎల్.ఏ. కుట్రపూరిత స్వార్థ రాజకీయాలకు మున్సిపాలిటి ని వాడుకొని దాన్ని ఈ రోజు భ్రస్టు పట్టించింది మీరు కాదా మాజీ కార్పొరేటర్లు బోడ దిన్నా మరియు తదితరులు మాట్లాడుతూ మాజీ ఏం.ఎల్.ఏ.ని ఇక్క 4 సార్లు ప్రజలు ఎన్నుకుంటే ఈ నగరాన్ని భుకబ్జాలు వ్యాపారాల స్వలాభం కోసం ఈ నగరాన్ని అస్తవ్యస్తం చేసాడు. గత ప్రభుత్వం చేపట్టిన మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ కు 1100 కొట్లు అనుకుంటే హూటా హూటిన ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా దాన్ని 1700 కోట్లకు పెంచారు. ఏకంగా 52 శాతం టెండర్ కాస్త పెంచారు. వాస్తవానికి ఈ రోజు వరకు ముల్టీ స్పెషాలిటి జరిగిన విలువ కేవలం 700 కోట్లు మాత్రమే మరి విగతా 1000 కోట్ల నిధులను మాజీ ఆర్థిక మంత్రి గారి స్వంత నియోజకవర్గానికి నిధులు మల్లిన్చుకున్నది నిజం కాదా.. ఇది మీ చకాని తనం కాదా.. ఎనాడైన మీరు మీ పార్టీ అధినేతతో జిల్లలో ఉన్న సమస్యలు అతని దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేసారా. ఈ విషయంపైనే కదా మొన్న ముఖ్యమంత్రి గారు హాస్పిటల్ సందర్శించి అధికరులుపై మండడిపడ్డది మర్చిపోయారా.. హన్మకొండ, వరంగల్ కాజిపేట నగరం అభివృద్ధిపై కు కుట్ర పన్నింది మీరు కాదా.. అదే నాయిని రాజేందర్ రెదది గెలిచినా మూడు నేలలకే ప్రజా శ్రేయస్సు ప్రధమ లక్షణంగా భుకబ్జకు గురైన నయీం నగర్ పెద్ద మోరి నాలను ప్రక్షాళన చేస్తోంది చూడటం లేదా.. 10 సంవత్సరాల్లో ఒక్క పేద వానికైనా డబల్ బెడ్ రూమ్ ఇచ్చావ.. లేకుంటే మీ కాంట్రాక్టర్ కు బేరం కుదర లేదా.. టెక్స్టైల్ పార్క్ కు శంకుస్థాపన చేసి నేటికి 7 సంవత్సరాలు దాటినా ఇంకా ఎందుకు నోచుల్కో లేదు ఇది మీ చేతకాని నాయకత్వపు లక్షం మీఎరు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి మీకు మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి, కలెక్టర్ ఆఫీస్ గురించి మాట్లాడుతున్నారు, అది ఏమైనా మీ బిఆర్ఎస్ పార్టీ ఫండ్ తో కట్టారా లేక కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో వచ్చిన కమీషన్ డబ్బులతో కట్టారా.. అది ప్రజా డబ్బులతో కట్టారు గుర్తు పెట్టుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే నగారాభివృద్ధికి బీజం పడింది ఇది మీరు గుర్తు పెట్టుకోవాలి. 2050 మాస్టర్ ప్లాన్ డిపిఆర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ ప్రతి పదనాలు సిద్దం అయ్యాయి అది గుర్తు ఉంచుకొని నోరు దగ్గర పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఎనుగల మనసా రామ్ ప్రసాద్, దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్ మాజీ కార్పొరేటర్లు అబూబాకర్, తాడిశెట్టి విద్యా సాగర్, నసీం జహాన్, వీరగంటి రవీందర్, ఏ. నాగరాజు, స్వామి చరణ్, నాయకులూ బిన్నీ లక్ష్మణ్, మొహమ్మద్ నసీర్, ఎస్. కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన





రాజాపేట, జూలై 01(తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం రాజపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు, ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు రాబోయే వర్షాకాలంలో వ్యాధులు డెంగ్యూ, కలరా, మలేరియా అతిసారం వ్యాధులను అరికట్టడానికి గ్రామాలు పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని దోమల నివారణకు గ్రామాలలో ఫాగింగ్ చేయించాలని ఎక్కడైనా నీటి నిల్వ ప్రదేశాలు ఉన్నచో అక్కడ ఆయిల్ బాల్స్ వేయాలని, గ్రామంలోని పిచ్చి మొక్కలు రోడ్లకు ఇరువైపులా తొలగించాలని, క్లోరినేషన్ చేయించాలని, ప్రతి వారంరోజులకు శుభ్రం చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ దినకర్, మెడికల్ ఆఫీసర్ సుప్రియ, సిహెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, జులై 01(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం వైస్ ఎంపీపీ కోటేష్ జన్మదినం పురస్కరించుకొని స్థానిక మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కోటేష్ కు శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు వైస్ ఎంపీపీ కోటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూరాల నరసింహ, మోట్లంపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆర్టీసీ కార్మికులకు హైయర్ పెన్షన్ చెల్లించాలి

**– సీఐటీయూ**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 01(తీన్మార్ న్యూస్): ఆర్టీసీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ టీజిఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను నల్లగొండ డిపో ముందు ఆవిష్కరించి కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేసి పెన్షన్ కుదించే చర్యలు విడనాడాలని అన్నారు. 2014 లో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడ్డ 7373 మందికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్ నోటీస్ లెక్కల షీటును కార్మికులకు ఇవ్వాలని ఆ నోటీసుతోపాటు చట్ట ప్రకారం పెన్షన్ ఎంత వస్తుందో తెలియజేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు వెలవరించి నేటికీ 20 నెలలు గడిచిందని తీర్పు అమలు చేయడంలో ఈపీఎఫ్ ఆర్పిఎఫ్ లు అనేక సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత మూడు నెలల గడువు లోపల చెల్లించవచ్చని సర్కులర్ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం 60 నుండి 70 రోజుల సమయం మాత్రమే ఇవ్వడం వల్ల కార్మికులు డబ్బులు చెల్లించే అవకాశం కోల్పోతున్నారు. డిమాండ్ నోటీసులు ఏ లెక్కల ఆధారంగా లెక్కించారో ఆ లెక్కలు కార్మికులకి ఇవ్వడం లేదు తమకు వచ్చిన డిమాండ్ నోటీసులో డబ్బులు చెల్లిస్తే తనకు పెన్షన్ ఎంత వస్తుందో తెలియడం లేదు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషన్ దృష్టికి సిఐటియు తీసుకువెళ్లిందని గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల పెన్షన్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఉపాధ్యక్షులు ఆర్ శ్యామ్ సుందర్, లింగయ్య, రాములు, శంకర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని జిల్లాల్లో మత్స్య శాఖ ఎన్నికలు నిర్వహించాలి

**మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ డిమాండ్**



హనుమకొండ, జూలై 01 (తీన్మార్ న్యూస్): సోమవారం హనుమకొండలోని మెపా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మెపా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్యశాఖ కమిటీల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో ఎవరి స్వలాభం కోసమో అర్థం కావడం లేదు అని, ప్రతి గ్రామంలో ముదిరాజ్ మత్స్య కారులకు మత్స్యశాఖ ఎన్నికల పైనా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మెపా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామ కృష్ణ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్ లతో పాటు రాజ్ కుమార్, మహేందర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటు ఆలస్యం

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, జూలై 01 (తీన్మార్ న్యూస్): కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 23.09.2023 తేదీన గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 331/ 2023 ద్వారా జారీ చేసియున్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడానికి శాయంపేట మండలం లోని కొన్ని గ్రామాలు అభ్యంతరాలు తెలపడం తో మండల ఏర్పాటు ఆలస్యం అవుతుందని, అదేవిధంగా

ములుగు మున్సిపాలిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేస్తూ మున్సిపాలిటీ



ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఉందని అయన తెలిపారు. ఈ సమస్యల పై ఉన్నత అధికారుల దృష్టికి, స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్**

హనుమకొండ, జూలై 01 (తీన్మార్ న్యూస్): హనుమకొండ గ్రంధాలయం ముందు దగ్గర ఏబిఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని ధర్నా ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ స్పందించి డీఎస్సీ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షలు వాయిదా వేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ఉద్యోగాలు తక్కువ వేయడం చాలా బాధాకరమని తక్షణమే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా గ్రూప్ 2,3 ఉద్యోగాలను ఎక్కువగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన ఏబిఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన




కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార సురేష్ ఏబిఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్ లక్ష్మణ్ సాయి కిరణ్ నవ్య వెంకటేష్ ప్రసన్న ప్రవళిక సత్య అనిల్ సురేష్ మమత రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అవమాన భారంతో వ్యక్తి బలవన్మరణం

**– భార్య అత్త మామలు కొట్టడం వలన వ్యక్తి మృతి**

గరిడేపల్లి, జూలై 01(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన మృతుడు పెండెం నరేష్, అతని భార్య పెండెం స్వప్న కు మధ్య గొడవలు జరగడంతో ఇరువురు వేరు వేరు గా ఉంటున్నారు. భార్య స్వప్నా మరియు అత్త మామ లు మేకపోతుల సైదులు, మేకపోతుల అంజమ్మ లు మృతుని ఇంటికి వెళ్ళి విడాకుల నోటిస్ మీద సంతకం పెట్టమని అతనిని చేతులతో కొట్టడంతో అతను అవమానానికి గురి అయి మనస్థాపం చెంది ఆదివారం రాత్రి ఇంటి నుండి బయటికి వెళ్ళి గ్రామ శివారులో మామిడి చెట్టుకు మోటార్ కేబుల్ వైరు తో ఉరి వేసుకొని మరణించినాడు. అని మృతుని తల్లి పెండెం యల్లమ్మ ఫిర్యాదు మేరకు వారి పై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఈట సైదులు తెలిపినారు. మృతునికి ఇద్దరు కూతుర్లు కలరు.



# సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

**పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ రంజిత్**

వరంగల్, జూలై 01 (తీన్మార్ న్యూస్): సోమవారం పిడిఎస్యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ రంజిత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వం పాఠశాలలు మొత్తం సమస్య వలయంగా ఉన్నాయని అన్నారు విద్యార్థులకు పాఠశాలకు సమస్యలతో స్వాగతం పలికినట్టుగా ఉందన్నారు కనీస మౌలిక సదుపాయాలు లేని స్థితి ఇవాళ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉందన్నారు ఒక్కొక్క పాఠశాలలో ఒక్కొక్క సమస్యలు ఉందని అన్నారు కొన్ని పాఠశాలలో పుస్తకాలు సరిపడా లేకుండా ఉన్న స్థితి కొన్ని పాఠశాలలో టీచర్లు లేకుండా ఉన్న స్థితి







మరికొన్ని పాఠశాలలో త్రాగడానికి మంచి నీరు లేని స్థితి మరుగుదొడ్లు లేని స్థితి ఇవ్వాలా ప్రధానంగా స్కావెంజర్లు లేకుండా విద్యార్థులు అనేక ఇబ్బందుల పడుతున్న స్థితి ఉంది ఇన్ని సమస్యలు ఉన్నా కూడా అధికారులు కనీసం పట్టించుకోకుండా ఉన్నట్లు కనబడుతున్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి అని సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్యూ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ విద్యార్థి నాయకులు అర్జున్ మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు సన్మానం

రాజాపేట, జూలై 01(తీన్మార్ న్యూస్): జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం రాజపేట పట్టణంలో సీనియర్ వైద్యులు డాక్టర్ భోగ జ్ఞానేందర్ 40 సంవత్సరాల నుండి ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సోమవారం జాతీయ గ్రామీణ వైద్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆయన తో పాటు ఆర్ఎంపీ వైద్యులు బొడ్డు లక్ష్మణ్ ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ ఈసీ మెంబర్ నంగునూరు కృష్ణ, ఎస్కె కరీం భాయ్, సట్టు నాని, సున్నం బట్టి రాజు, గంధమల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్పుకు నోటీస్ జారీ

**– అభ్యంతరాల, సూచనల వ్యక్తంకు ప్రత్యేక గ్రామ సభలు**

**– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, జూలై 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా, జిల్లా పేరు మార్చుటకు అభ్యంతరాల స్వీకరణకు నోటీస్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పేరును సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా మారుస్తూ పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరిగిందని జిల్లా పేరు మార్చడం పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బుదవారం గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రామ సభల ద్వారా తెలుగు,




ఇంగ్లీష్, ఉర్దూ భాషలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నీతి ఆయోగ్ ఆరు అంశాలలను గుత్తి కోయగూడాలకు అందించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ములుగు, జూలై 01 (తీన్మార్ న్యూస్): నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను చిట్టచివర ఉన్న గుత్తి కోయగూడాలకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ లో భాగంగా సంపూర్ణత అభియాన్ జూలై 4వ తేదీ నుండి కన్నాయిగూడెం మండలంలో అమలు కోసం సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రివ్యూ నిర్వహించారు. వైద్య శాఖకు సంబంధించి Anc రిజిస్ట్రేషన్స్ హైపర్ టెన్షన్ డయాబెటిస్ టెస్టులు చేయాలని పౌష్టికాహారానికి సంబంధించి గర్భిణులకు సప్లమెంటరీ న్యూట్రిషన్ అందించాలని, వ్యవసాయానికి సంబంధించి నేల పరీక్షలు చేసి సాయిల్ హెల్త్ కార్డ్ రైతులకి అందించాలని మహిళా సంఘాలకు లోన్లు అందించాలని సంబంధించిన



అధికారులు వాటి అమలు పర్యవేక్షించి సంపూర్ణ అభియాన్ మూడు నెలల ప్రణాళికను విజయవంతం చేయాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో మెడికల్ ఆఫీసర్ సిడిపిఓ ఏవో డి ఆర్ డి ఓ డిప్యూటీ డిఆర్డిఓ నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిదినాలు పేరగడంపై కేంద్రం విస్మయం

న్యూఢిల్లీ: తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో మునుపెన్నడూ లేనిరీతిలో ఉపాధిహామీ పనిదినాలు పెరగడంపై కేంద్ర ప్రభుత్వం విస్మయం వ్యక్తం చేసింది. ఇందుకు గల కారణాలు తెలుపుతూ సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. త్వరలో కేంద్ర బృందాలను తనిఖీకి పంపించాలని నిర్ణయించింది. ఏప్రిల్లో ఉపాధిహామీ పనులు రాష్ట్రంలో ప్రారంభమయ్యాయి. ఆ నెలతో పాటు మే, జూన్లలోనూ భారీగా పనిదినాలు నమోదయ్యాయి. ఏప్రిల్లో 19,89,740 మంది కూలీలకు 4,27,09,616 పనిదినాలు; మేలో 22,08,256 మందికి 4,29,91,467; జూన్లో ఈ నెల 20 వరకు, 10,86,155 మందికి 85,60,952 పనిదినాలు కల్పించినట్లు నమోదైంది. వాటి ఆధారంగా కేంద్రం చెల్లింపులు చేస్తుంది. ఈ మేరకు ఈ నెల 20 వరకు నమోదైన పనిదినాల సంఖ్య పెరుగుదల అసాధారణంగా ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో గణాంకాల నమోదు, ఎక్కువ మొత్తంలో కూలీలకు చెల్లింపులపై కేంద్రం ఆరా తీసింది. 2004 నుంచి ఇంతవరకు జరిగిన పనులను పరిశీలించింది. గత ఏడాది కంటే, జిల్లాల వారీగా, వరంగల్లో 232 శాతం, ములుగులో 231, కామారెడ్డిలో 229, ఖమ్మంలో 218, కరీంనగర్లో 217, సిద్దిపేటలో 200, పెద్దపల్లిలో 191, జోగులాంబ గద్వాలలో 187, రాజన్న సిరిసిల్లలో 181, మంచిర్యాలలో 180, హనుమకొండలో 178, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్లలో 169, జగిత్యాలలో 168, భద్రాద్రి కొత్తగూడెంలో 156, జనగామలో 155, మహబూబాబాద్, నిజామాబాద్లలో 151 శాతం చొప్పున పనిదినాలు పెరిగినట్లు నమోదైంది. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. కేంద్రం ఉపాధిహామీ కూలీల వేతనాలను పెంచిన నేపథ్యంలో తెలంగాణలో మునుపెన్నడూ లేనిరీతిలో పనిదినాలు నమోదయ్యాయని, గతంతో పోలిస్తే 18 జిల్లాల్లో పెరుగుదల శాతం ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నామని, ఇలా పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలను వెల్లడిస్తూ సమగ్ర నివేదికను కేంద్రానికి అత్యవసరంగా పంపించాలని ఎన్ఆర్ ఈజీఎస్ ఉప కార్యదర్శి ఆశీశ్ గుప్తా లేఖ రాశారు. దీంతోపాటు గత నెల 24న ఉపాధిహామీ పనుల తీరుపై తాము జారీచేసిన ఉత్తర్వులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని సూచించారు. ఈ మొత్తం అంశాలకు సంబంధించి నివేదిక అందిన తర్వాత కేంద్ర బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం లేఖలు.. కేంద్రం లేఖపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఆ 18 జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాసింది. ఆయా జిల్లాల్లో పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలు తెలియజేయాలని సూచించింది. కేంద్ర బృందాలు వచ్చేనెల మొదటి వారంలో తనిఖీలకు వస్తున్నందున సంబంధిత రికార్డులను భద్రపరుచుకోవాలని ఆదేశించింది. ఆయా పనులకు సంబంధించి గ్రామసభల తీర్మానం, పనుల నిర్వహణకు నిరభ్యంతర పత్రం, పనులకు బోర్డులు, అంచనా వ్యయాలు, ఎంతమందికి పని కల్పించింది. పనిదినాలెన్ని. తదితర వివరాలతో పాటు పని ప్రారంభించడానికి ముందు, ముగిసిన తర్వాత తీసిన ఫొటోలను పంపించాలని ఆదేశించింది..

# వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనది

**వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కు ఘన సన్మానం**

గరిడేపల్లి, జూలై 01 ( తీన్మార్ న్యూస్): మండల కేంద్రమైన గరిడేపల్లి లో వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారి నరేష్ ను ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ధనలక్ష్మి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు మానవ రూపంలో ఉన్న భగవంతుడు తో సమానమని తెలిపారు. అలాంటి వృత్తిలో ఉంటూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ వారి ప్రాణాలకు రక్షకులుగా నిలవడం ఎంతో అదృష్టం అన్నారు. వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది ఎంతో పుణ్యం చేసుకుంటే ఈ అవకాశం లభిస్తుందని



అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యవృత్తిలోనీ అందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు సేవలు అందిస్తు వైద్యులు మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత.. మీడియా ప్రతినిధులపై పోలీసుల దౌర్జన్యం..

హైదరాబాద్ : నగరంలోని గాంధీ హాస్పిటల్ వద్ద ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. నిరుద్యోగుల సమస్యపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌ను పరామర్శించేందుకు విపక్ష నేతలతో పాటు నిరుద్యోగులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

ఈ క్రమంలో కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులపై పోలీసులు దౌర్జన్యం చేశారు. ఓ కెమెరామెన్ పట్ల ఓ ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారు. కెమెరామెన్‌ను నెట్టివేశాడు. ఓ మహిళా జర్నలిస్టుతో కూడా మరో పోలీసు అధికారి వాగ్వాదానికి దిగారు. దీంతో మీడియా ప్రతినిధులు పోలీసుల తీరుపట్ల తీవ్రంగా మండిపడ్డారు. మీడియాను అడ్డుకోవడం ఏంటని నిలదీశారు. పోలీసుల తీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తంగా గాంధీ ఆస్పత్రి వద్ద స్థానిక పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ బలగాలను మోహరించారు. గాంధీ ఆస్పత్రిలోకి వెళ్లే ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతే హాస్పిటల్‌లోకి పంపిస్తున్నారు పోలీసులు. మీడియాను మాత్రం హాస్పిటల్‌లోకి అనుమతించడం లేదు.



# తెలంగాణలో బ్లాక్ బుక్ సంచలనం

కరీంనగర్: హాట్ టాపిక్ గా బ్లాక్ బుక్ వార్నింగ్.. తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ హెచ్చరిక హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ నేతల అవినీతికి వంతపాడుతున్న అధికారులు, అక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు రాష్ట్రంలో మళ్లీ బ్లాక్ డేస్ తెస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలకు బ్లాక్ బుక్ రాస్తానని ప్రకటించారు కౌశిక్‌రెడ్డి. రామగుండం ఎన్టీపీసీ బూడిద తరలింపులో అక్రమాలపై మంత్రి పొన్నం 100కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపిస్తూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆరోపణలు చేశారు కౌశిక్‌రెడ్డి. ఈ క్రమంలో పొన్నం తప్పు చేయలేదంటే వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే తాను బ్లాక్ బుక్ రాస్తున్నానని ?. అందులో తొలి పేరు మంత్రి పొన్నందేనంటూ బుక్‌లో రాసి మీడియాకు ప్రదర్శించారు కూడా? అయితే ఇంతకీ ఈ బ్లాక్ బుక్ రాయాలనే ఆలోచన కౌశిక్‌రెడ్డి సొంతంగా తీసుకున్నదా? పార్టీ సూచనలు, ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. తాను రాసే బ్లాక్ బుక్‌లో పేర్లు ఉన్నవారిపై బీఆర్ఎస్ అధికారంలో రాగానే చర్యలు ఉంటాయని కౌశిక్‌రెడ్డి చెప్పడం? ఇటు బీఆర్ఎస్‌లోనూ.. అటు కాంగ్రెస్‌లోనూ చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ అధికారంతో పార్టీ తరఫున కౌశిక్‌రెడ్డి ప్రకటన చేస్తారంటూ గులాబీ పార్టీ నేతలే గొణుక్కుంటు న్నారు.ఏపీలో టీడీపీ యువనేత లోకేశ్ రెడ్‌బుక్ నుంచి స్ఫూర్తి పొంది? కౌశిక్‌రెడ్డి అలాంటి ప్రకటన చేశారా? అంటూ కొందరు ఆరా తీస్తున్నారు. లోకేశ్ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడిగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో పార్టీలో నిర్ణయం తీసుకుని రెడ్‌బుక్ రాశారని?. కౌశిక్‌రెడ్డికి పార్టీలో ఏం అధికారం ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. నిన్న గాక మొన్న పార్టీలో చేరి? ఈటల రాజేందర్ పుణ్యమా అని ఎమ్మెల్సీ అయిపోయారని? కాలం కలిసివచ్చి ఎమ్మెల్యే అయినంత మాత్రాన తనదే పార్టీ అన్నట్లు బ్లాక్ బుక్ రాయడమేంటని ప్రశ్నిస్తున్నారు మరికొందరు నేతలు.కేటీఆర్ లేదా కేసీఆర్ లు ఏమైనా కౌశిక్‌కు ప్రత్యేక అధికారాలిచ్చారా? అంటూ కొంతమంది బీఆర్ఎస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై అణచివేతతోపాటు తమ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించడానికి లోకేశ్ రెడ్‌బుక్ రాస్తున్నట్లు చెప్పారు. తన యువగళం పాదయాత్రలో కార్యకర్తల వేదనను చూసి ఆ నిర్ణయం తీసుకున్నారు. కానీ, తెలంగాణలో కౌశిక్‌రెడ్డి సొంత వ్యవహారంలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదారు నెలలకే బ్లాక్‌బుక్ అంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం సరికాదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బూడిద తరలింపులో జిల్లా మంత్రితో వచ్చిన గొడవను? పార్టీకి ఆపాదిస్తూ బ్లాక్ బుక్ రాయడానికి కౌశిక్ ఎవరనే చర్చ మొదలైంది. మరోవైపు కౌశిక్ రెడ్డి చేసిన ప్రకటనకు మద్దతుగా ఆ పార్టీలో ఏ నేత మాట్లాడటం లేదు. దీంతో కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ వ్యవహారంతో పార్టీకి ఎటువంటి సంబంధం లేదనే వాదన వినిపిస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు మాజీ మంత్రులు సైతం?. కౌశిక్‌రెడ్డి, మంత్రి పొన్నం మధ్య వివాదాన్ని ఓ జిల్లా ఇష్యూగానే పరిగణిస్తున్నట్లు చెబుతున్నారు. అలాంటప్పుడు కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్‌కు ఏ మాత్రం సీరియస్‌నెస్ ఉండదనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఇలాంటి రాతలు, ప్రకటన వల్ల పార్టీ ఇమేజ్ మరింత డామేజ్ అయ్యే అవకాశం కూడా ఉందని విమర్శలు వినిపిస్తు న్నాయి.లోకేశ్‌తో తనను తాను పోల్చుకోవడం కౌశిక్‌రెడ్డికి అడ్వాంటేజ్ ఏమో గాని? బ్లాక్‌బుక్ వంటి ప్రకటనతో సీరియస్ అంశాన్ని నీరుగార్చే అవకాశం ఉంటుందని కొందరు బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయ పడుతున్నారు. మొత్తానికి కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్ నిర్ణయం ఆవేశంగా తీసుకున్నదా? లేక పార్టీ పెద్దలతో నిర్ణయించిన తర్వాతే అలాంటి ప్రకటన చేయాల్సి వచ్చిందా? అన్నది తేలాల్సి వుంది. పార్టీ పరంగా విధాన నిర్ణయాలు తీసుకున్నప్పుడు అగ్ర నేతలో? పార్టీలో పెద్ద పదవు ల్లో ఉన్న నేతలో ఇలాంటి ప్రకటన చేస్తే బాగుండేదని బీఆర్ఎస్ వర్గాల అభిప్రాయం.మరి ఇలాంటి పరిస్థితుల్లో కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ లో ఇంకా ఎవరెవరి పేర్లు రాస్తారు? ఈ బ్లాక్ బుక్ లో ఎక్కిన నేత లు, అధికారులపై ఎవరు చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తిక రంగా మారింది. దీనికి గులాబీ పెద్దలు ఎలాంటి ముగింపు ఇస్తారో చూడాల్సివుంది.

# బీజేపీలో కనిపించని ఆపరేషన్ ఆకర్ష్...

హైదరాబాద్: రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ?తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారథి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డికి జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జ్‌గా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్ట్రానికి దూరంగా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని మరికొందరు గుర్తు చేస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న కాషాయ దళానికి పార్టీలో నెలకొన్న స్తబ్ధత కొంత ఇబ్బందికరంగా మారింది. పార్టీ అధిష్టానం త్వరితగతిన నిర్ణయం ప్రకటిస్తే, లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకునేపనిలో పడింది. ఈ సందర్భంలో బీజేపీ ఏం చేయబోతుంది..? ఆపరేషన్ ఆకర్ష్ చేపడతారా ? లేదా ? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ స్థానంలో నిలబడాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ పెట్టుకున్న టార్గెట్ అచీవ్ చేయడానికి ఇది క్లిష్ట సమయమనే చెప్పవచ్చు. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన 35 శాతం ఓట్లను కాపాడుకోవడం బీజేపీ ముందున్న సవాల్ . పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి బీజేపీ సిద్ధాంతాలు, మోదీ నాయకత్వంపై నమ్మకమున్న వారు పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని ఇప్పటికే రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఐదారుగురు బీజేపీలోకి వస్తారని జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే బీజేపీ ఫోకస్ మాత్రం ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ మీద లేదనే చెప్పాలి. కొత్త అధ్యక్షుడు వచ్చాక ఆయన చూసుకుంటారులే అన్నట్లు మిగతా నేతలు ఉన్నారు.కాంగ్రెస్‌లో చేరలేని పరిస్థితి ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ జెండా వైపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరాలంటే మాత్రం వారికి ఓ కండిషన్ అడ్డు వస్తోంది. ఎమ్మెల్యేలు బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాలనేది పార్టీ కండిషన్. గతంలో కమలం పార్టీలో చేరిన వారంతా అలానే వచ్చి బై ఎలక్షన్ ఎదుర్కొన్నవారే. మరీ ఇప్పుడు ఆ కండిషన్ కు కాస్త బ్రేక్ ఇస్తుందా లేక రాజీనామా చేసి రావాల్సిందే అంటుందా అన్న ప్రశ్న కూడా బీజేపీ వైపు చూసే నేతలను సందిగ్ధంలో పడేసింది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ను ఎలా చూస్తుందో వేచి చూడాలి..!

# నీట్ వ్యవహారం... సీబీఐ దూకుడు

పాట్నా: నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం.. యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. తమ పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తుంటే.. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి. దీనిపై పార్లమెంట్ లోనూ చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.. సంచలనంగా మారిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసింది.. తాజాగా.. నీట్ యూజీ పేపర్‌లీక్ కేసులో జార్ఖండ్ జర్నలిస్ట్ ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.. శనివారం జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేసిన అఃఐ అధికారులు అతన్ని విచారిస్తున్నారు.ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్‌ను అరెస్టు చేసిన తర్వాత.. జర్నలిస్ట్ ను అదుపులోకి తీసుకున్నారు. హజారీబాగ్ నగరంలో నీట్ పరీక్ష నిర్వహణకు స్థానిక ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎహ్సానుల్ హక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ ఇంతియాజ్ ఆలం ఎన్‌టీఏ అబ్జర్వర్, ఒయాసిస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం సమన్వయకర్తగా వ్యవహరించారని.. అధికారులు వెల్లడించారు. వారిద్దరిని పూర్తిస్థాయిలో ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేశారు. ఇదే కేసులో జిల్లాకు చెందిన మరో అయిదుగురిని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా.. జార్ఖండ్ జర్నలిస్ట్ జమాలుద్దీన్ అన్సారీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కేసులో ఇప్పటికే అరెస్టైన హజారీబాగ్ స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఇద్దరు నిందితులకు జర్నలిస్ట్ జమాలుద్దీన్ సహకరించాడని అఃఐ పేర్కొంది.. నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి గుజరాత్‌లోని ఏడు చోట్ల అఃఐ సోదాలు నిర్వహించింది.. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో తనిఖీలు చేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఇప్పటివరకూ 6 ఈఎఖీల నమోదుచేశారు.కాగా.. జూన్ 27న ఈ కేసులో సీబీఐ తొలి అరెస్టు చేసింది . పాట్నాకు చెందిన ఇద్దరు అరెస్టయిన నిందితులు అశుతోష్ కుమార్, మనీష్ కుమార్ ను అరెస్టు చేశారు. పరీక్షకు హాజరైన వారిలో కొందరికి లీక్ అయిన నీట్ ప్రశ్నపత్రం, సమాధానాల కీలను ఇచ్చినట్లు తేలడంతో వారిని అరెస్టు చేశారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి అప్పగిస్తామని విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఒక రోజు తర్వాత జూన్ 23న సీబీఐ ఎఫ్ఐఆర్ ను నమోదుచేసింది.

# నాలుగు జిల్లాల నేతల ఆశలపై నీళ్లు

హైదరాబాద్,: తెలంగాణ మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కేవలం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్నాయి. అంతే కాదు పదేళ్లుగా పార్టీ కోసం పోరాడి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం ఆరాటంగా ఎదరు చూస్తున్నారు. ఇలాంటి వారందరికీ పార్టీ అధినాయకత్వం లోక్ సభ ఎన్నికల డెడ్ లైన్ పెట్టింది. మంచి ఫలితాలు సాధిస్తే మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని ఆశ కల్పించారు. దీంతో అందరూ శ్రమపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న సామల కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా దగ్గరుండి గెలిపించుకుని వచ్చారు. మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన గట్టిగా పట్టుబడుతు న్నారు. ఇలాంటి ఆశావహులంతా ఆశగా ఎదురు చూస్తున్న వేళ రేవంత్‌రెడ్డి ఢిల్లీలో అసలు విషయం చల్లగా చెప్పారు. అసలు మంత్రి వర్గంలో ఖాళీలు లేవని తేల్చేశారు. ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్న దానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విస్తృత చర్చ జరుగుతోంది. తెలంగాణలో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 119. ఇందులో పదిహేను శాతం మందికి మాత్రమే మంత్రులుగా ఉండేందుకు అవకాశం ఉంది. అంటే ముఖ్యమంత్రి సహా పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మరో పదకొండు మంది ప్రమాణం చేశారు. అంటే పన్నెండు మంది ప్రమాణం చేశారు. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. సామాజికవర్గాల ప్రకారం చూస్తే పన్నెండు మందిలో ముఖ్యమంత్రితో సహా నలుగురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పొందారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ ఆలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే...బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు.ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ...సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్‌లో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి...కేబినెట్‌లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. దీంతో పార్టీలో చేరిన దానం నాగేందర్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి. మంత్రి పదవుల కోసం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ పైనా తీవ్ర ఒత్తిడి ఉంది. కనీసం నాలుగైదు స్థానాలను భర్తీ చేసి ఒక్క దాన్ని ఖాళీగా ఉంచాలనుకున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ వద్దకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. కొత్తగా చేర్చుకున్న వారిలో ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారని భావిస్తున్నారు. అయితే హైకమాండ్ దీనికి అంగీకరించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి పదవుల విషయంలో తమ సిఫారసులు చూడాలని భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వాళ్లు కూడా కొన్ని పేర్లను హైకమాండ్ కు ఇచ్చారు. ఆ పేర్లు.. రేవంత్ రెడ్డి ఇచ్చిన పేర్లు వేర్వేరు. వాటిలో పేర్లను ఖరారు చేస్తే వర్గ పోరాటం మరింత పెరుగుతుందన్న ఆందోళనతో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయానికి రావాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర నేతలకు సహాలిచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకోవడమే కాదు.. వారికి మంత్రి పదవులు కూడా ఇ?సతే పార్టీలో తిరుగుబాటు వస్తుందని.. పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ సహజంగానే వినిపిస్తోంది. అదే సమయంలో భర్తీచేయాల్సిన పదవులు ఆరే ఉన్నాయి. కానీ ఆశించేవారు అంత కంటే ఎక్కువ ఉన్నారు. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వకపోయినా మిగిలిన వాళ్లు అసంతృప్తికి గురవుతారు. మామూలుగా అయితే పార్టీని నమ్ముకున్న వారికి పదవులు ఇచ్చి.. సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఎలాగోలా సర్ది చెప్పుకుని రేవంత్ బయటపడేవారు. కానీ బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రయోగించి బీఆర్ఎస్ పార్టీ నేతల్ని చేర్చుకుంటూండటంతో కొత్త తలనొప్పులు వస్తున్నాయి. హైదరాబాద్ కు మంత్రి ఉండాలంటే.. ఇప్పుడు దానం నాగేందర్ తో ప్రమాణం చేయించాలి. ఎంపీగా ఓడిపోతే ఆయనకు పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్న ప్రచారం ముందు నుంచీ జరుగుతోంది. ఆయనకు పదవి ఇస్తే ఇతర కాంగ్రెస్ నేతలు ఫైర్ అవుతారు. అలాగే మరికొంత మందినేతల చేరికపైనా పార్టీలో అసంతృప్తి ఉంది. అన్నీ కలిపి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా మారుతూండంతోనే ఆయన మంత్రివర్గ విస్తరణ విషయాన్ని తాత్కలికంగా పక్కకు పెట్టేశారని అంటున్నారు. అయితే.. ఈ పదవుల కోసం ఎప్పుడూ ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. రేవంత్ పరిష్కరించుకోలేని సమస్యగా దీన్ని పక్కన పెట్టేస్తే అంతకంతకూ పెరుగుతూనే ఉంటుందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

# 18 నుంచి డీఎస్సీ షెడ్యూల్...

హైదరాబాద్: తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షల షెడ్యూలును విద్యాశాఖ జూన్ 28న ప్రకటించింది. దీనిప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్‌షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (ఖఇ) పరీక్ష జరగనున్నాయి. జులై 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ (ూఉ) పరీక్షలు నిర్వహించనున్నారు. జులై 20న ఎస్‌జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జులై 24న స్కూల్ అసిస్టెంట్ బయాలాజికల్ సైన్స్ , జులై 26న తెలుగు భాషా పండిట్ (, సెకండరీ గ్రేడ్‌టీచర్ పరీక్ష, జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.

రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించి గత ఫిబ్రవరి 28న పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం విధితమే. దరఖాస్తుల గడువు ఈ నెల 20తో ముగిసింది. ఈ పోస్టులకు మొత్తం 2.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అభ్యర్థుల పరంగా చూస్తే, సుమారు 2 లక్షల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

టీఎస్ డీఎస్సీ 2024 పరీక్షల షెడ్యూలు..

- జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, రెండో షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహిస్తారు.
- జులై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష
- జులై 20న ఎస్జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు
- జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష
- జులై 23న సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్ష
- జులై 24న స్కూల్ అసిస్టెంట్ – బయలాజికల్ సైన్స్ పరీక్ష
- జులై 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, మరాఠీ పరీక్షలు
- జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష
- జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష.
- ఆగస్టు 5 వరకు మిగతా పరీక్షలను నిర్వహించనున్నారు.

తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి కంప్యూటర్ ఆధారిత డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ దరఖాస్తు గడువు జూన్ 20తో ముగియగా.. మొత్తం 2,79,956 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులు రాగా.. తర్వాత నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు అందాయి. నాన్‌లోకల్ కోటా (5 శాతం) కింద అవకాశం ఉండటంతో ఇతర జిల్లాలకు చెందినవారు కూడా..హైదరాబాద్ జిల్లాలో అధికంగాదరఖాస్తులు వచ్చా యి. ఇక అతి తక్కువగా మేడ్చల్ జిల్లా నుంచి 2,265 దరఖాస్తులు రాగా.ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖా స్తులు అందాయి. ఈ లెక్కన ఒక్కో పోస్టుకు 25 చొప్పున పోటీపడుతున్నారు.

# ఇష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోవచ్చు

## నిట్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి : గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సిరి ఫంక్షన్ హాల్ లో వరంగల్ లోని నిట్ లో పనిచేసిన ప్రముఖ విశ్రాంత ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి గారిచే పాఠశాలలోని 8, 9, 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎవరు కూడా ఏ విషయంలోనైనా వంద శాతం పరిపూర్ణులు కారు అనీ, ప్రతి ఒక్కరికీ కొన్ని తెలియని విషయాలు కూడా ఉంటాయన్నారు. కానీ మనం కష్టపడి చదువుతూ ఆయా విషయాల పట్ల అవగాహన పెంచుకుంటూ, మన జ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకునే అవకాశం మాత్రం ఉందన్నారు. ఈ క్రమంలో ఆయన థర్మో డైనమిక్స్ సూత్రాలను మన నిత్య జీవితానికి అన్వయిస్తూ చెప్పిన ఉదాహరణలు విద్యార్థులను ఆలోచింపజేసాయి. పిల్లలందరూ జ్ఞానాన్ని ఆర్జించాలనే ఒక తృష్ణతో నిరంతరం అభ్యసనం చేస్తూ ఉంటేనే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుంద`న్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో విద్య పట్ల, తమ తమ లక్ష్యాల సాధన పట్ల ప్రేరణ కలిగించేలా చేయడానికి ఈ రోజు ప్రముఖ రసాయన శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ని మా పాఠశాలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆయన చెప్పిన విషయాలను అందరూ అవగాహన చేసుకొని, నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని అల్లెంకి మహాలక్ష్మి కళ్ళకు గంతలు కట్టుకొని వివిధ వస్తువుల పేర్లు, రంగును కేవలం వాసన ద్వారా కనుగొని చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, రమేష్ బాబు, లింగేశ్వర్, రిజ్వాన్, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచర్ కు స్టూడెంట్స్ ట్రీట్ మెంట్

ఖమ్మం: మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడో ప్రబుద్ధుడు. తాగిన మైకంలో విద్యార్థులను దూషించడంతో స్థానికుల తరగతి గదిలో బంధించారు. స్థానికంగా కలకలం సృష్టించిన ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలలో మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరయ్యాడు. సుధాకర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో క్లాస్ రూమ్‌లోకి వచ్చి, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల దురుసుగా ప్రవర్తించాడు.

దీంతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. ఆగ్రహంతో ఊగిపోయిన స్థానికులు స్కూల్‌కు వచ్చి తరగతి గదిలో బంధించి తాళం వేశారు విద్యార్థులతో తల్లిదండ్రులు స్థానికులు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించవలసిన ఉపాధ్యాయుడే మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడు. తాగిన మత్తులో విద్యార్థులను దూషించి స్థానికుల చేత తరగతి గదిలో బంధించారు. ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలకు ఒకే ఒక ఉపాధ్యాయుడు సుధాకర్. ఐదు తరగతులకు ఒకడే బోధిస్తున్నాడు. ఆ ఒక్కడు కూడా సక్రమంగా హాజరు కాకపోగా, నిత్యం మద్యం సేవించి రావడం, ఇష్టం వచ్చినట్లు విద్యార్థులను దూషిస్తున్నాడు. మద్యం సేవించి రావడం దురదృష్టకరం. తరగతి గదిలో దూషించడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కొంతమంది స్థానికులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని పరిస్థితిని పరిశీలించారు. గదిలో పెట్టి తాళం వేసి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. మద్యం సేవించి పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుడు సుధాకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# తెలంగాణలో అంతా అమ్మదయానే...

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సూపర్ పవర్‌పై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇన్‌చార్జిగా పార్టీ వ్యవహారాలన్నీ ఆమె కనుసన్నల్లో జరుగుతున్నట్లే? ప్రభుత్వంలోనూ ఆమె జోక్యం చేసుకోవడంపై స్వపక్షం నుంచే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలో నయా పవర్ సెంటర్‌గా మారిన దీప్‌దాస్ మున్షీ మెప్పు కోసం నేతలంతా పడరాని పాట్లు పడుతున్నారు. ఆమె అనుగ్రహం ఉంటే చాలు పనులన్ని ఇట్టే చక్క బెట్టుకోవచ్చని నేతలు పోటీ పడుతున్నారని చెబుతున్నారు.

కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పార్టీ హైకమాండ్ ప్రతీ రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌లను, సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తుంటుంది. ఇలా నియమించిన ఇన్‌చార్జ్‌లే రాష్ట్ర వ్యవహారాలను పార్టీ అధిష్టానానికి చేరవేస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ అధిష్టానానికి ఇన్‌చార్జులే కళ్లు, చెవులు అన్న మాట. ఇన్‌చార్జ్‌లు చెప్పిందే పార్టీ అధిష్టానం వద్ద చెల్లుబాటు అవుతుంది. అందుకే వారికి అంత ప్రియారిటీ ఉంటుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఇన్‌చార్జి అధికారాలు చాలానే ఉంటాయి. పార్టీ వ్యవహారాల విషయంలో ఇన్‌చార్జ్ మాటకే ఎక్కువ విలువ ఉంటుందని టాక్. దీన్ని అదునుగా చేసుకొని తెలంగాణ ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షి చక్రం తిప్పుతున్నారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరంగా ఏ పని జరగాలన్నా ఇన్‌చార్జి అనుగ్రహం ఉంటే ఇట్టే జరిగిపోతున్నాయంటున్నారు. పార్టీలో తనకు అనుకూలంగా ఉన్న వారి పనులు చకచక జరిగేలా దీపాదాన్ మున్షీ సహకరిస్తున్నారని, ఆమెకు నచ్చకపోతే కొర్రీలు విధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపికపైనా ఆమె జోక్యం చేసుకున్నారని తెలుస్తోంది. దీప్‌దాస్ మున్షీ మరో పవర్ సెంటర్‌గా మారుతున్నా, రాష్ట్రంలోని ముఖ్యనేతలు సైతం ఏమీ అనలేక మౌనంగా ఉండిపోతున్నారని చెబుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొందరికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారంటే అధిష్టానంలో ఆమె పరపతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అంటున్నారు. ఇక ప్రభుత్వపరంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు సైతం దీపాదాస్ డీల్ చేసి, పరిష్కరించారని అంటున్నారు.

వాస్తవానికి దీపాదాస్ మున్షికి తెలంగాణ ఇన్‌చార్జిగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించలేదు. కేరళ కాంగ్రెస్‌కు కూడా దీప్‌దాస్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా మాణిక్‌రావు ఠాక్రేను తప్పించిన తర్వాత.. దీపాదాస్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి ఆమె కేరళ రాష్ట్రాన్ని పట్టించుకోకుండా.. కేవలం తెలంగాణలోనే మకాం పెట్టారు. జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా ఇల్లు తీసుకొని ఇక్కడే ఉంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన దీప్‌దాస్ మున్షి, ఇప్పుడు ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటుండటంతో పార్టీలోనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రభుత్వం నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని భావించింది. ఆ విషయంలో దీప్‌దాస్ మున్షి జోక్యం చేసుకోవడం వల్ల పదవుల భర్తీ ఇప్పటికీ కొలిక్కి రాలేదంటున్నారు. కేబినేట్ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుడి విషయంలో ఆమె ఆశీస్సులు ఉంటే పనవుతుందని? నేతలంతా ఆమె చుట్టే ప్రదర్శనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఓ మంత్రి సైతం ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆశీస్సుల కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కొన్ని వివాదాల్లో చిక్కుకున్న మంత్రి.. అధిష్టానం అండ కోసం ఇన్‌చార్జితో ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద టి.కాంగ్రెస్‌లో ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ఫుల్ పవర్ సెంటర్‌గా మారారన్నదే గాంధీభవన్ టాక్. ఆమె ఆశీస్సులు ఉంటే పనులు చకచక జరుగుతాయనే టాక్‌తో దీప్‌దాస్ మున్షితో పరిచయం పెంచుకోడానికి, ఆమె ఆశీస్సులు పొందడానికి నేతలు పోటీపడుతున్నారు.

# అప్పులా...ఆగండి... ఆగండి...

హైదరాబాద్: పాలన గాడిలో పెట్టే పనిలో రేవంత్ సర్కార్ ఉంది. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్న అతి పెద్ద సమస్య రుణ మాఫీ. ఆ తర్వాత ఆరు హామీలు నెరవేర్చేందుకు సమకూరవలసిన డబ్బు. ఇవన్నీ పక్కనపెడితే గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కు తిప్పలుగా తయారవుతున్నాయి. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం అప్పులు, జీతాల చెల్లింపులకే పోతోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులకు నెల నెలా వడ్డీలు కట్టవలసిన దుస్థితి ఏర్పడింది. యావరేజ్ న చూస్తే రోజుకు రూ.207 కోట్లు కేవలం వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సంక్షే పథకాలను అమలు చేసేదెలా? అన్నదే రేవంత్ సర్కార్ ను వేధిస్తున్న సమస్య, రేవంత్ సర్కార్ కేలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా అప్పులు ఇష్టారీతిన చేయొద్దనే నిర్ణయం తీసుకుంది. నెలకు కేవలం తెచ్చిన అప్పులకు కట్టే వడ్డీ రూ.6 వేల కోట్లకు పైగానే అని స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అధికారులు చెబుతున్నారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు ఎలాగోలా తిప్పలు పడి కడుతుంటే పదే పదే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్ ను రెచ్చగొట్టి ఇరుకున పెడుతున్నారు. రుణమాఫీ డెడ్ లైన్ అందులో భాగమే. ఇలాంటి డెడ్ లైన్స్ రెచ్చగొట్టి పెట్టించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరి సలపకుండా చేయడమే అని రాజకీయ విమర్శకులు సైతం బీఆర్ఎస్ ఎత్తుగడలను ఎండగడుతున్నారు. ఇప్పటి దాకా రేవంత్ సర్కార్ ప్రయోపయోగ నిర్మాణాలు, పథకాలు తదితర పనులకు గాను దాదాపు రూ.7 వేల కోట్ల మూలధన వ్యయంగా ఖర్చు చేసింది. గత సర్కార్ ఇష్టారీతిన చేసినట్లుగా గాక ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రేవంత్ సర్కార్ రాష్ట్ర ఆర్థిక శాఖకు సూచనలు ఇచ్చారని తెలుస్తోంది. బడ్జెట్ లిమిట్స్ కు లోబడి మార్కెట్ రుణాలు తీసుకుని బడ్జెట్, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని రేవంత్ సర్కార్ పాటిస్తోంది. పైగా గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే అప్పులు తగ్గుముఖం పట్టేలా చేశారు రేవంత్ . గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగినందున రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జీఎస్డీపీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తక్కువ అప్పులు చేయటం కొత్త మార్పునకు సంకేతం. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ వడ్డీలు చెల్లించింది. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చెల్లింపులు చేసింది ఎక్కువగా ఉండటం రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణాల మాఫీకి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర నిర్ణయం తీసుకుంది. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. భారీ నిధులతో కూడుకున్న పనులే.

వీటన్నింటికీ మించి ప్రతి నెలా మొదటి అయిదు రోజుల్లోనే ఉద్యోగులకు జీతాలను పంపిణీ చేసే ప్రక్రియను పునరుద్ధరించిన తీరు రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు సాక్ష్యం. గత ప్రభుత్వం బడ్జెట్లో చూపించకుండా గుట్టుగా లోన్లు తెచ్చినట్లు కాకుండా.. రిజర్వు బ్యాంకు నుంచే బహిరంగంగానే మార్కెట్ రుణాలు తీసుకుంది. వీటిలో ఒక్క రూపాయి కూడా నిరర్థకంగా ఖర్చు చేయలేదు. తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారం తగ్గించుకుంటూ వస్తోంది. . కాగా ఇప్పటిదాకా తెచ్చిన అప్పులన్నీ 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ. 59 వేల 625 కోట్ల కేటాయింపులనుంచే కావడం గమనార్హం. ఇదే విషయాన్ని అసెంబ్లీలో సైతం ప్రకటిచింది కాంగ్రెస్ సర్కార్.

# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే విజయ రమణారావు




పెద్దపల్లి ప్రతినిధి: స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొనీ లాటరీ పద్ధతిన 466 మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తు న్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని, 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుం దని తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ బుక్... ప్రమాణికం...

మహబూబ్ నగర్,: తెలంగాణలో రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. అలాగే రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలిపారు. రేషన్ కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసమే అన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు రోజుల్లో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.దిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి... రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రైతుల పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదన్నారు. అయితే బంగారంపై తీసుకున్న రుణాలు మాఫీ కావని సీఎం స్పష్టం చేశారు. పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ తర్వాత రైతుభరోసా ఇతర పథకాలపై దృష్టి పెడతామన్నారు. తెలంగాణ బడ్జెట్ ను వాస్తవ అంచనాలకు అనుగుణంగా రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంపై అసెంబ్లీలో చర్చించి కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ ముందుకు తెస్తామన్నారు. అసెంబ్లీలో చర్చించి డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, కేవలం పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో రెవెన్యూ పెరిగిందన్నారు.

ప్రతి నెలా ఆర్టీసీకి రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఉచిత బస్సు పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేటు 30 శాతం నుంచి 80 శాతానికి పెరిగిందన్నారు. దీంతో ఆర్టీసీ నిర్వహణ నష్టాలు తగ్గాయన్నారు. గత అప్పులతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సదుపాయంతో టెంపుల్ టూరిజం పెరిగిందన్నారు. దీంతో జీఎస్టీ ద్వారా ఆదాయం పెరిగిందని సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్నా కాంగ్రెస్ సర్కార్ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బీసీ కమిషన్ పదవీకాలం ముగుస్తుందని, కొత్త వారిని నియమించిన తరువాత కుల గణన చేస్తామన్నారు.గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి నెల రూ. 7 వేల కోట్ల అప్పులు తీరుస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 7 నుంచి 11 శాతం వడ్డీతో అప్పులు తెచ్చిందన్నారు. రుణభారం తగ్గించేందుకు రుణాల వడ్డీని తగ్గించుకునే పనిలో ఉన్నామన్నారు. ఒక్కశాతం తగ్గినా రూ. 700 కోట్లు ఆదా అవుతాయన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలను కేంద్రం దృష్టిలో ఉంచి అధిక నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# జూలై 3న గరికపాటి నర్సింహ రావు ఆధ్యాత్మిక ప్రవచనం

సూర్యాపేట: జులై 3 బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో ఆధ్యాత్మిక ప్రవచకులు మహా సహస్రవదాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు చే కర్మ సిద్ధాంతంపై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనము బోధించనున్నట్లు కార్య క్రమ నిర్వాహకులు బొమ్మిడి అశోక్ తెలిపారు. శనివారము సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రవి మహల్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తన ఆధ్యాత్మిక బోధనలతో ఎంతోమందినీ ఆధ్యాత్మిక చింతన వైపు మళ్లించి తన వాగ్వైభవంతో నవ్వులను పండించడమే కాకుండా, ఆలోచనలను రగిలించే సంస్కరణ రణ పండితుడు, మహా సహస్రావధాని, ప్రవచన కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి గరికపాటి నరసింహారావు అన్నారు. జూలై 3 బుదవారం శనివారం సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరుగు ఈ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి ఆధ్యాత్మిక వేత్తలు, పట్టణ ప్రముఖులు, సాహిత్య అభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమము సాయంత్రం 5 గంటల కు ప్రారంభము అవుతున్న0దున సమయ పాలన పాటి0చి ఆధ్యాత్మిక సభ ప్రాంగణం కు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సన్నిధి అరణ్య డెవలపర్స్, వి కేర్ హాస్పిటల్, గ్లోబల్ కంటి ఆసుపత్రులతో పాటు ఫంక్షన్ హాల్ ఉచితంగా అందజేసిన రవి మహల్ యజమాని కర్నాటి రవి కుమార్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తూముల ప్రవీణ్, నూకల శైలేందర్, బొడ్డు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ



## -సభకు హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

మంథని : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ., మంథని కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం రైతు బంధు పథకంపై ప్రత్యేక మహా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సహకార శాఖ సూపరింటెండెంట్ సువర్ణ, మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, ఏఓ శ్రీకాంత్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పంట కాలానికి గానూ రూ.7500 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం చేయుటకు గానూ సహకార సంఘ సభ్యులు, రైతుల నుండి అభిప్రాయ సేకరణ వ్రాత పూర్వకంగా తీసుకున్నట్లు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. ఐదెకరాలలోపు సీలింగ్ విధించి రైతు భరోసా ఇవ్వాలని కొంతమంది, 10 ఎకరాలలోపు ఇవ్వాలని మరికొంత మంది , గుట్టలు, ఎస్ఆర్ఎస్పి భూములకు ఇవ్వొద్దని ఇంకొంతమంది, గత ప్రభుత్వం ఇచ్చినట్లు ఇవ్వాలని, సాగు చేసిన భూ విస్తీర్ణానికే ఇవ్వాలని, 3ఎకరాలలోపు ఇవ్వాలని, ఐటి చెల్లించేవారికి, చిన్న రైతులకు ఇవ్వాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్ ఆకుల రాజబాపు, కొత్త శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఈఓలు శివకుమార్, మధుకర్, సుధీర్, సంఘ సభ్యులు, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ ఎప్పుడొస్తారు..?

న్యూయార్క్: ఈ నెల ప్రారంభంలో ప్రముఖ ఆస్ట్రోనాట్? సునీతా విలియమ్స్? ఆమె కొలీగ్ బుచ్ విల్ మోర్ ఇద్దర్నీ నాసా స్పేస్‌కి పంపించిందన్న విషయం గుర్తుందా..? నిజానికి ఆటంకాలతోనే మొదలైన వాళ్ల ప్రయాణం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. అసలు ఆమె భూమిపైకి ఎప్పుడొస్తారన్న క్లారిటీ రావట్లేదు. నాసా కూడా ఆమె తిరుగు ప్రయాణంపై ఆ రోజొస్తారు.. ఈ రోజొస్తారని చెబుతున్నారే తప్ప?పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వడం లేదు . భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర ఇది మూడోసారి.అయితే వాళ్ల మిషన్ కేవలం 8 రోజులు మాత్రమే అంటే జూన్ 13 తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. ఆ తర్వాత వాళ్లిద్దరూ జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది.. కానీ మళ్లీ అదే సమస్య స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది. వ్యోమనౌకలో హీలియం లీకేజీ సమస్య ఏర్పడటంతో దాన్ని సరిదిద్దే పనిలో స్టార్ లైనర్ ఇంజనీర్లు ఉన్నారు. అయితే ఇప్పటికీ ఇంకా పరిష్కారం దొరకలేదు. దీంతో సునీతా విలియమ్స్, మరో వ్యామోగామి బుచ్ విల్ మోర్ ఎప్పుడు భూమికి తిరిగి వస్తారన్న విషయంలో స్పష్టత లేదు

# ఆర్సీబీ కోచ్‌గా కార్తిక్.. టైటిల్ కలను నిజం చేస్తాడా..?

ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన దినేశ్ కార్తిక్ కొత్త అవతారమెత్తనున్నాడు. సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు కార్తిక్ బ్యాటింగ్ కోచ్‌గా ఎంపికయ్యాడు.

అంతేకాదు మెంటార్‌గానూ ఈ వెటరన్ క్రికెటర్ సేవలందించనున్నాడు. ఈ విషయాన్ని బెంగళూరు ఫ్రాంచైజీ జూలై 1 సోమవారం అధికారికంగా ప్రకటించింది.

'ఆర్సీబీ కొత్త తరాన్ని మెరికలుగా మార్చేందుకు బ్యాటింగ్ కోచ్‌గా, మెంటార్‌గా దినేశ్ కార్తిక్ సిద్ధమవుతున్నాడు. ఐపీఎల్ మెగా వేలంతో పాటు, 18వ సీజన్‌లో కార్తిక్ అనుభవం ఎంతో ఉపయోగపడనుంది' అని ఆర్సీబీ ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. దాంతో, బెంగళూరు పురుషుల జట్టు ఐపీఎల్ టైటిల్ కలను కార్తిక్ నిజం చేస్తాడా? లేదా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.

మాటల హోరుతో అలరిస్తూనే..

భారత క్రికెటర్లలో దినేశ్ కార్తిక్ ప్రయాణం విభిన్నమైనది. పడిలేచిన కెరటంలా సాగింది అతడి కెరీర్. అవును. ఓవైపు కామెంటేటర్‌గా మాటల హోరుతో అలరిస్తూనే.. క్రికెటర్‌గానూ మైదానంలో అతడు అదరగొట్టాడు. రెండేండ్ల క్రితం ఐపీఎల్‌లో మెరుపు బ్యాటింగ్‌తో కార్తిక్ 2022లో పొట్టి ప్రపంచ కప్ స్క్వాడ్‌కు ఎంపికయ్యాడు.




అయితే.. ఆస్ట్రేలియా ఆతిథ్యమిచ్చిన ఆ మెగాటోర్నీలో ఫినిషర్‌గా కార్తిక్ దారుణంగా విఫలమయ్యాడు. దాంతో, జట్టులో చోటు కోల్పోయాడు. ఇక అతడి పనై పోయిందిలే అనుకున్న వేళ పదిహేడో సీజన్‌లో కార్తిక్ ఓ రేంజ్‌లో ఆడాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) ఎలిమినేటర్‌లో ఓడిపోవడంతో కార్తిక్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికేశాడు. ఆ తర్వాత లెజెండరీ ఆటగాడు టీ20 వరల్డ్ కప్ ఎలైట్ కామెంటరీ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్నాడు.

# హరికేన్ ఎఫెక్ట్.. బార్బడోస్‌లోనే టీమ్‌ఇండియా

17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన..

ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది. దీంతో యావత్ భారతావని సంబురాల్లో మునిగి తేలుతోంది. ఇక సొంతగడ్డపై భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు యావత్ దేశం సిద్ధంగా ఉంది. అయితే.. భారత అభిమానుల ఆశలకు హరికేన్ తుఫాను గండి కొట్టింది. తుఫాను కారణంగా రోహిత్ సేన స్వదేశానికి రావడం ఆలస్యం కానుంది.

ఫైనల్ మ్యాచ్‌కు వేదికైన బార్బడోస్ లో ప్రస్తుతం ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. బెరిల్ హరికేన్ తుఫాను కారణంగా అక్కడ విమానరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బార్బడోస్ విమానాశ్రయాన్ని కూడా మూసివేయాల్సి వచ్చింది. రెండో ప్రమాద హెచ్చరికలను జారీ చేసిన వెస్టిండీస్ అధికారులు.. ప్రజలెవరూ బయటకు రావొద్దని సూచించారు. ప్రస్తుతం అక్కడ గరిష్టంగా 210 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. ఫలితంగా ఎయిర్‌పోర్ట్స్‌లో రాకపోకలను నిలిపివేశారు. దీంతో టీమ్‌ఇండియా జట్టు మొత్తం అక్కడే చిక్కుకుపోయింది. వారంతా ప్రస్తుతం హోటల్‌లోనే ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. అన్నీ అనుకూలంగా ఉండి ఉంటే ఇవాళ ఉదయం 11 గంటల కంతా భారత జట్టు స్వదేశంలో అడుగుపెట్టి ఉండేది.

మరోవైపు పొట్టి వరల్డ్ కప్ ట్రోఫీ గెలుపొంది యావత్ దేశాన్ని సంబురాల్లో



ముంచిన రోహిత్ సేనను ఘనంగా సన్మానించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తోంది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ జై షా స్వయంగా వెల్లడించారు. అయితే, జట్టు బార్బడోస్ నుంచి భారత్‌కు బయలుదేరిన తర్వాతే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జట్టు మొత్తం అక్కడ చిక్కుకుపోయినట్లు పేర్కొన్నారు.

వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

# టీమిండియా కాబోయే హెడ్ కోచ్ ఎవరు ..?

## కీలక వ్యాఖ్యలు చేసిన బీసీసీఐ సెక్రెటరీ జై షా..!

టీ20 ప్రపంచకప్‌తో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగింది. ఐసీసీ ట్రోఫీని నెగ్గి భారత ఆటగాళ్లు కోచ్‌కు ఘన వీడ్కోలు పలికారు. ఇక ప్రస్తుతం కాబోయే కోచ్ ఎవరనే చర్చ మరోసారి మొదలైంది. హెడ్ కోచ్ దరఖాస్తులు ఆహ్వానించడంతో పాటు ఇంటర్వ్యూలు సైతం నిర్వహించింది. ఇందులో ఎవరిని ఎంపిక చేశారన్నది ప్రకటించలేదు. తాజాగా బీసీసీఐ సెక్రటరీ జైషా కొత్త చీఫ్ నియామకానికి సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. శ్రీలంక సిరీస్‌లో టీమిండియా కొత్త కోచ్‌తో ఆడుతుందన్నారు. ఇటీవల క్రికెట్ అడ్వైజరీ కమిటీ కొత్త కోచ్‌కు ఇంటర్వ్యూలు చేసిందని గుర్తు చేశారు. ఇందులో ఒకరిని హెడ్ కోచ్‌గా ఎంపిక చేసి.. త్వరలో ప్రకటిస్తారన్నారు. సీఏసీ నిర్ణయం ప్రకారం పని చేస్తామన్నారు. వీవీఎస్ లక్ష్మణ్ జింబాబ్వే టూర్‌కు వెళ్తున్నారని.. కానీ, కొత్త కోచ్ శ్రీలంక సిరీస్‌లో చేరుతారన్నారు. ఇక కొత్త కోచ్ పదవీకాలం జూలై 2024 నుంచి 31 డిసెంబర్ 2027 వరకు సాగుతుంది. జూన్ 18న బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ గౌతమ్ గంభీర్, డబ్ల్యూవీ రామన్ ప్రధాన కోచ్ పదవికి ఇంటర్వ్యూ చేసిన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనలో జూలై 27 నుంచి ఆగస్టు 7 మధ్య పర్యటించనున్నది. ఇందులో టీ20లతో పాటు వన్డే సిరీస్‌లో ఆడనున్నది. ఇక టీ20 వరల్డ్ గెలుపొందిన అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం టెస్టులు, వన్డేల్లోనే




ఇండియాకు సారథ్య బాధ్యతలు చూసుకోనున్నాడు. ప్రస్తుతం టీ20 కెప్టెన్ రేసులో హార్దిక్ పాండ్యా ముందువరుసలో ఉన్నాడు. వెస్టిండిస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే, అంశంపై జైషా స్పందిస్తూ.. 'కెప్టెన్సీపై నిర్ణయాన్ని సెలెక్టర్లు తీసుకుంటారు. వారితో చర్చించిన తర్వాత దాన్ని ప్రకటిస్తాం. హార్దిక్ గురించి అడిగారు. అతని ఫామ్‌పై చాలా ప్రశ్నలు ఉన్నాయి. కానీ, తాము, సెలెక్టర్లు విశ్వాసం చూపించాం. పాండ్యా తనను తాను నిరూపించుకున్నాడు' అన్నారు. గత పదేళ్లలో పలు టోర్నీలో ఫైనల్‌కు చేరినా.. టైటిల్స్‌ను గెలుచుకోలేదని.. ప్రస్తుతం ఆ కరువును తీర్చిందన్నారు. ఇకపై విజయపరంపర కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్పిన్ తంత్రం పేస్ మంత్రం.. బౌలర్లే మ్యాచ్ విన్నర్లు

'నాకు నలుగురు స్పిన్నర్లు కావాలి. మేము అక్కడ (వెస్టిండీస్) చాలా క్రికెట్ ఆడాం. నలుగురు స్పిన్నర్లను ఎందుకు ఎంపిక చేశారన్నదానికి కారణాలను నేనిప్పుడు వెల్లడించను.

అమెరికాకు వెళ్లాక చెబుతా..' టీ20 ప్రపంచకప్ కోసం అమెరికా విమానమెక్కబోయే ముందు చీఫ్ సెలక్టర్ అగార్కర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో రోహిత్ అన్న మాటలవి. ఆ తర్వాత దీని గురించి ఎవరూ రోహిత్‌ను ఈ ప్రశ్న అడగకపోయినా ఫలితాలు మాత్రం కండ్ల ముందే కనిపిస్తున్నాయి. ఈ టోర్నీలో ఫైనల్ చేరాలంటే ఇంగ్లండ్‌తో జరిగిన కీలక సెమీస్ మ్యాచే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. గయానా పిచ్‌పై అక్షర్, కుల్‌దీప్ చేసిన స్పిన్ మాయకు బట్లర్ సేనకు కండ్లు బైర్లు కమ్మాయి. సూపర్8 దశ నుంచి 'స్పిన్నర్లు భారత్‌కు మ్యాచ్ విన్నర్లు'గా మారారు. పేస్‌కు అనుకూలించిన అమెరికా పిచ్‌లపై కుల్‌దీప్‌ను పక్కనబెట్టిన భారత్.. తదుపరి దశలో మాత్రం అతడిని తుదిజట్టులోకి రప్పించి అనూహ్య ఫలితాలు రాబట్టింది.

ఫైనల్ మ్యాచ్‌లో మినహాయిస్తే అంతకుమునుపు 4 మ్యాచ్‌లలో అతడు 10 వికెట్లు పడగొట్టాడు. తుది పోరులో అంతగా ఆకట్టుకోకపోయినా ఈ టోర్నీలో అతడు 9 వికెట్లు తీయడంతో పాటు బ్యాట్‌తోనూ రాణించగా




సౌతాఫ్రికాతో ఫైనల్‌లోనూ జట్టును ఆదుకున్నాడు. భారత విజయాల్లో పేసర్లదీ కీలకపాత్రే. ఈ టోర్నీలో అత్యధిక వికెట్ల వీరులలో అర్ష్‌దీప్ (17)దే అగ్రస్థానం. ఇక 'మోస్ట్ ట్రస్టెడ్ బౌలర్' జస్‌ప్రిత్ బుమ్రా 15 వికెట్లు తీసి భారత విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. టోర్నీ ఆసాంతం భారత్‌కు వికెట్ కావాలనుకున్న ప్రతీసారి రోహిత్.. బుమ్రా వైపునకే చూశాడు. ఫైనల్‌లో భారత్ హీరో హార్దిక్ (11) సైతం అటు బ్యాట్‌తో ఇటు బంతితోనూ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ, డబ్ల్యూటీసీలో సీనియర్లు ఆడుతారు : జే షా

బ్రిడ్జ్‌టౌన్: వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆడేందుకు సీనియర్ ఆటగాళ్లు భారత జట్టుకు అందుబాటులో ఉంటారని బీసీసీఐ కార్యదర్శి జే షా పేర్కొన్నారు.

టీ20లకు గుడ్‌బై చెప్పిన కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో జట్టు సారథ్యాన్ని హార్దిక్ పాండ్యాకు ఇస్తారా అన్న అంశంపై సెలెక్టర్లు నిర్ణయం తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. శనివారం జరిగిన టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఇండియా థ్రిల్లింగ్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. అయితే జే షా మీడియాతో మాట్లాడుతూ.. టీ20 వరల్డ్‌కప్ టైటిల్ గెలవడంలో సీనియర్ల పాత్ర కీలకమైందన్నారు.

ముగ్గురు గొప్ప ఆటగాళ్లు టీ20లకు స్వస్తి పలికారని, దీంతో జట్టులో మార్పులు స్టార్ట్ అయినట్లు షా తెలిపారు. జట్టు ఆడుతున్న తీరు చాలా ప్రగతిశీలంగా ఉందని, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గడమే మన టార్గెట్ అని, ఇలాంటి జట్టుతోనే ఆ టోర్నీల్లో ఆడుతామని, సీనియర్లు ఉంటారని షా వెల్లడించారు. ఒకవేళ సీనియర్ క్రికెటర్లు ఫిట్‌గా ఉంటే, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కన్నా ముందు భారత జట్టు కనీసం 9 వన్డేలు ఆడనున్నది. ఆ మ్యాచుల్లో సీనియర్లు ఆడే ఛాన్సు ఉన్నది. శ్రీలంక, న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లతో మూడేసి వన్డేలు ఇండియా ఆడాల్సి ఉన్నది.




కెప్టెన్ పాండ్యా !

టీ20 వరల్డ్‌కప్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. అయితే రోహిత్ శర్మ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆ బాధ్యతలను పాండ్యాకు అప్పగిస్తారన్న అంశంపై ఆయన క్లారిటీ ఇచ్చారు. కెప్టెన్సీ అంశాన్ని సెలెక్టర్లే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. సెలెక్టర్లతో చర్చలు జరిపిన తర్వాత ఆ అంశంపై ప్రకటన చేస్తామన్నారు. ఇండియా అన్ని టైటిళ్లను గెలవాలని ఉందని, తమ వద్ద బెంచ్ స్ట్రెంన్త్ ఎక్కువగా ఉందని, తాజా జట్టులోని ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే జింబాబ్వేకు వెళ్తున్నారని, అవసరం అయితే మూడు జట్లను కూడా పోటీలో దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జే షా తెలిపారు.

# మధురమీ విజయం.. కరీబియన్ గడ్డపై

## సరికొత్త చరిత్ర లిఖించిన రోహిత్‌సేన

క్రికెట్.. క్రికెట్ ఈ మూడు అక్షరాల పదానికి ఉన్న క్రేజ్ మాటలకందనిది! ఏ క్షణాన మన దేశానికి పరిచయం అయ్యిందో కానీ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగింది. సుదీర్ఘ క్రికెట్ చరిత్రలో భారత్‌ది మరుపురాని అధ్యాయం. స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి నేటి ఏఐ యుగం వరకు దేశంలో క్రికెట్ ఒక మతంగా వర్ధిల్లుతూనే ఉన్నది. కాలం మారినా..తరాలు బదిలీ అవుతున్నా.. ఆట పట్ల అభిమానం అంతకంతకూ పెరుగుతూనే ఉన్నది. ఇది అంతా ఎందుకు చెప్పుకోవాల్సి వస్తుందంటే.. క్రికెట్ జగత్తును మరోమారు రంజింపచేస్తూ టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన వేళ జాతి యావత్తు సంబురాల్లో మునిగిపోయింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా గెలుపు సంబురాల్లో తేలిపోయారు.

ఈ చిరస్మరణీయ విజయం వెనుక వెలకట్టలేని భావోద్వేగాలను ఎన్నో దాగున్నాయి. 2013 నుంచి నిన్న మొన్నటి వరకు అందినట్లే అంది చేజారుతున్న ఐసీసీ ట్రోఫీ ఎట్టకేలకు చెంతకు చేరడంపై ప్లేయర్లు ఎదుర్కొన్న బాధలు వారి చెమర్చిన కండ్లలోనే కనిపించాయి. 2014 టీ20 వరల్డ్‌కప్‌లో రన్నరప్ నుంచి మొదలుపెడితే స్వదేశం వేదికగా గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి వరకు మెగాటోర్నీలు మనల్ని ఊరిస్తూనే వచ్చాయి. కానీ కోట్లాది మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలు ఫలించిన సమయాన కరీబియన్ గడ్డపై రోహిత్‌సేన కొత్త చరిత్ర లిఖించింది. కింగ్‌స్టన్ ఓవల్ మైదానంలో దక్షిణాఫ్రికాతో నువ్వానేనా అన్నట్లు సాగిన సమరంలో భారత్‌నే విజయం వరించింది. 17 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ టీమ్‌ఇండియా రెండోసారి కప్‌ను ముద్దాడింది. మెగాటోర్నీలో ప్రత్యర్థులను చిత్తుచేస్తూ భారత్ అజేయంగా పొట్టి ప్రపంచకప్‌ను సగర్వంగా దక్కించుకుంది. ఐర్లాండ్‌తో పోరు నుంచి మొదలుపెడితే సఫారీలతో టైటిల్ ఫైట్ వరకు ఎక్కడా విశ్రమించకుండా మన వీరులు చూపించిన పోరాటం మాటల కందనిది. ఆఖరి టీ20 ప్రపంచకప్ ఆడిన విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, జడేజా కలను సాకారం చేసుకుని తమ కెరీర్‌కు ఘనమైన ముగింపు పలికారు.

సమిష్టిగా సత్తాచాటుతూ



వెస్టిండీస్, అమెరికా వేదికలుగా దాదాపు నెలన్నర రోజుల పాటు సాగిన మెగాటోర్నీలో భారత్ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. ఒక్క ప్లేయర్‌పైనే పూర్తిగా ఆధారపడకుండా పరిస్థితులకు అనుగుణంగా కీలకంగా వ్యవహరిస్తూ జట్టు విజయాల్లో పాలుపంచుకున్నారు. ఐపీఎల్ ముగిసిన వారం రోజుల వ్యవధిలోనే అమెరికాలో అడుగుపెట్టిన భారత్.. తమ లక్ష్యమేంటో చేతల్లో చూపెట్టింది.

అగ్రరాజ్యంలో క్రికెట్ అభివృద్ధి కోసం ఐసీసీ రూపొందించిన ప్రణాళికలో 'డ్రాప్ ఇన్ పిచ్' రూపంలో ఇబ్బందులు ఎదురైనా మొత్తంగా మెగాటోర్నీ విజయవంతంగా ముగిసింది. ఒకానొక దశలో భారత జట్టుకు అనుకూలంగా ఐసీసీ షెడ్యూల్ ఉందని పలువురు మాజీలు అనవసర విమర్శలు చేసినా..మన టైటిల్ విజయాన్ని అడ్డుకోలేకపోయారు.

ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన విరాట్ కోహ్లీ.. ఓపెనర్‌గా విజయవంతం కావడంలో విఫలమైనా.. మేనేజ్‌మెంట్ అతనిపై ఎనలేని విశ్వాసాన్ని ఉంచింది. ఇది కెప్టెన్ రోహిత్‌శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ మాటల్లో చాలా స్పష్టంగా కనిపించింది. కోహ్లీ.. టైటిల్ ఫైట్‌లో తన విలువేంటో చూపెట్టాడు. ఇలా తమ పాత్రలకు న్యాయం చేస్తూ బ్యాటింగ్‌లో రోహిత్, పంత్, సూర్యకుమార్, హార్దిక్ బాధ్యాతాయుత ఇన్నింగ్స్‌లతో కదంతొక్కితే.. బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్, అక్షర్ సమయోచితంగా వ్యవహరించారు.

# టీమ్ ఇండియాకు 125కోట్లు బంపర్

## ప్రైజ్‌మనీ ప్రకటించిన బీసీసీఐ

న్యూఢిల్లీ: భారత క్రికెటర్లపై కనకవర్షం కురుస్తున్నది. సుదీర్ఘ కలను సాకారం చేసుకుంటూ కరీబియన్ గడ్డపై కొత్త చరిత్ర లిఖించిన టీమ్‌ఇండియాపై ఓ వైపు ప్రశంసలతో పాటు నగదు ప్రోత్సాహకాల పరంపర కొనసాగుతున్నది.

17 ఏండ్ల తర్వాత టీ20 ప్రపంచకప్‌ను దేశానికి అందించిన టీమ్‌ఇండియా క్రికెటర్లకు బీసీసీఐ ఏకంగా రూ.125 కోట్ల బంపర్ ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఈ విషయాన్ని బోర్డు కార్యదర్శి జై షా ఆదివారం అధికారికంగా ప్రకటించారు. బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో హోరాహోరీగా సాగిన




ఫైనల్లో రోహిత్‌సేన చిరస్మరణీయ విజయం సాధించిన వేళ షా..ఎక్స్‌లో స్పందిస్తూ 'రోహిత్‌శర్మ అసమాన నాయకత్వంలో భారత్ అద్భుత పోరాటపటిమ కనబరిచింది.

అపజయమెరుగకుండా టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన తొలి జట్టుగా టీమ్‌ఇండియా నిలిచింది. అద్భుతమైన ప్రదర్శనతో విమర్శలకు దీటైన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచకప్ గెలిచిన జట్టుకు రూ.125 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటిస్తున్నాం' అని అన్నాడు.

# తెలంగాణలో క్రికెట్‌కు కొత్త జోష్

హెచ్‌సీఏ చీఫ్ జగన్‌మోహన్

త్వరలో కొత్త స్టేడియాల నిర్మాణం

హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌లో నిర్ణయాలు

హైదరాబాద్: బీసీసీఐ సహకారంతో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ 'తెలంగాణ క్రికెటర్ల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ హెడ్‌గా మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్ నియమించేందుకు చర్చలు జరుపుతున్నాం. జిల్లా కేంద్రాల్లోనూ స్టేడియాల నిర్మాణానికి కసరత్తు మొదలుపెట్టాం' అని అన్నారు. ఈనెల 8 నుంచి దేశవాళీ క్రికెట్ మొదలవుతుందని కార్యదర్శి దేవరాజ్ పేర్కొన్నారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆడిట్‌ను క్లియర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**